నవతెలంగాణ

1

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్-ములుగు

గురువారం సెప్టెంబర్ 12, 2024

గంజాయి విక్రయిస్తున్న మహిళ అరెస్ట్

నవతెలంగాణ కాశిబుగ్గ

గంజాయి అమ్మిన, అక్రమరవాణా చేసిన, దగ్గర ఉంచుకొని గంజాయి తగిన వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఇంతేజార్‌గంజ్ సీఐ మచ్చ శివకుమార్ హెచ్చరించారు. నగరంలోని మండిబజార్‌లో బుధవారం షేక్ రషీదాబేగం అనే మహిళ గంజాయి అమ్ముతుండగా ఇంతేజర్‌గంజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఇంతేజార్ గంజ్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ శివకుమార్ నిందితురాలి వివరాలు వెల్లడించారు.



కాజీపేట మండలం శాయంపేటకు చెందిన షేక్ రషీదా బేగం (38) అనే మహిళ ఇంట్లో గొడవల వల్ల మానసికంగా క్రుంగి ఎలాగైనా సులభంగా డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో బల్లర్ష నుండి గంజాయిని తీసుకుని వచ్చి అమ్మితే ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చునని తెలుసుకొని, 15రోజుల క్రితం బల్లర్ష వెళ్లి ఖలీమ్ అనే వ్యక్తి దగ్గర రూ.3వేలతో అర కిలో గంజాయిని కొని నగరానికి తీసుకువచ్చింది. ఆ గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి మండి బజార్ ఏరియాలో మసీదుల వద్ద గంజాయి తాగే వ్యక్తులకు అమ్ముతూ డబ్బులు సంపాదిస్తుంది. ఇదే క్రమంలో బుధవారం ఒక సంచిలో సుమారు పావు కిలో గంజాయిని పెట్టుకుని మండి బజార్‌లోని మద్రాసి మసీద్ ఉండగా అంతలోనే పెట్రోలింగ్ పోలీస్ వాహనం రాగా పోలీసులను చూసి భయపడి పారిపోవడానికి ప్రయత్నించగా పోలీసులు పట్టుకున్నారు. నిందితురాలి నుండి రూ.6250 విలువ గల 250గ్రాముల గంజాయి, రూ.3050 నగదును సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు.

ఎండు గంజాయిని పట్టుకున్న రైల్వే పోలీసులు

వరంగల్ రైల్వే స్టేషన్‌లో బుధవారం జీఆర్‌పి ఆర్పిఎఫ్ సిబ్బంది రూ.4.35లక్షల విలువ గల ఎండు గంజాయిని పట్టుకున్నారు. జీఆర్‌పి ఇన్స్పెక్టర్ సురేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం జీఆర్‌పి ఆర్ పి ఎఫ్ సిబ్బంది వరంగల్ రైల్వేస్టేషన్‌లో తనిఖీలు చేస్తుండగా 2వ నెంబర్ ప్లాట్ ఫారంపై నలుగురు వ్యక్తులు రెండు షోల్డర్ బ్యాగులతో అనుమాన స్పదంగా ఉన్నారు. దీంతో పోలీసులు వారి బ్యాగులను తనిఖీ చేయగా అందులో భువనేశ్వర్ నుండి మన్మాడుకు అక్రమంగా తరలిస్తున్న రూ.4,35,625 విలువ గల 17,425 కిలోల ఎండు గంజాయి ఉండటంతో ఆర్పీఎఫ్ ఎస్ఐ వెంకటేశ్వర్లు గంజాయిని స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు సోహెల్ షాకీర్ ఇనాంధార్, అస్తాబ్ సమీర్ షేక్, సాకీబ్ జిలాని షేక్, అభిషేక్ తిక్కయ్య రెడ్డి లపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు జీఆర్‌పి ఇన్స్పెక్టర్ సురేందర్ తెలిపారు.

రాజకీయ పార్టీలకు అతీతంగా సేవా కార్యక్రమాలు

సేవ చేయడంలో మానసిక సంతృప్తి

ఎస్ఆర్ఆర్ సంస్థల అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-రాయపర్తి

రాజకీయ పార్టీలకు, కులమతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని ఎస్ఆర్ఆర్ సంస్థల అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం శ్రీసీతా సుందర రామచంద్రస్వామి దేవాలయం ప్రాంగణం చుట్టూ ప్రహరీ గోడ, టైల్స్, కుర్చీల కోసం రూ.30 లక్షలను విరాళం అందజేసి పనులను ప్రారంభించారు. తదుపరి 16మందికిపైగా దివ్యాంగులకు ఉచిత బ్యాటరీ ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్ని సేవ కార్యక్రమాలు చేపట్టిన మండల ప్రజల సుఖ సంతోషాల కోసమే అని తెలిపారు. ఎంత సంపాదించినా అందులో కొంత పేద ప్రజలకు, వికలాంగులకు సేవ చేయడంలో ఎనలేని తృప్తి కలుగుతుందని వ్యాఖ్యానించారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనాను అలవర్చుకొని ప్రశాంత జీవితాన్ని కొనసాగించాలన్నారు. అనంతరం రాయపర్తి అంబేద్కర్ కాలనీలో గణపతి ఉత్సవంలో పాల్గొని ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలోమాజీ జడ్పీటీసీ రంగు కుమార్, లేతాకుల మధుకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, పరుపాటి రాజిరెడ్డి, ఐరెడ్డి వెంకటరెడ్డి, సూరి, సుధాకర్, బిక్షపతి, కోలా అనిల్, గబ్బెట బాబు, వెంకటయ్య బిక్షపతి, ఐత రాజు, ప్రవీణ్, జంపి పాల్గొన్నారు.

విద్యార్థులు వ్యసనాల బారిన పడొద్దు : సీఐ

నవతెలంగాణ-వరంగల్

విద్యార్థులు దురువ్యసనాలకు అలవాటు పడవద్దని మట్టెవాడ సిఐ గోపి అన్నారు. వరంగల్ మట్టెవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మత్తు పదార్థాల వినియోగము అవగాహన, జరుగుతున్న ప్రమాదాల నివారణ కోసం మట్టెవాడ సీఐ డాక్టర్ గోపి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే అరుణ అధ్యక్షతన గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో సీఐ డాక్టర్ గోపి విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. నిత్యజీవితంలో నేటి సమాజంలో గంజాయి మాదకద్రవ్యాల వినియోగం పెరిగిపోతుందన్నారు. పిల్లలు చదువులో చురుకుగా ఉండాలని అన్నారు. నిత్యజీవిత సంఘటనలు ఉదాహరిస్తూ అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దేవులపల్లి కిరణ్ కుమార్, ప్రభాకర్, చౌకత్ అలీ, సుదర్శన్ పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షులుగా మహేశ్వర్‌గౌడ్ ఎంపిక పట్ల మోకుదెబ్బ హర్షం

నవతెలంగాణ-నర్సంపేట

పీసీసీ అధ్యక్షులుగా మహేశ్వర్‌గౌడ్ ఎంపిక పట్ల గౌడ జన హక్కుల పోరాట సమితి(మోకు దెబ్బ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్ హర్షం వెలు బుచ్చారు. బుధవారం సంఘం పట్టణ కమిటీ అధ్యక్షులు గండుగిరి గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమా వేశంలో ముఖ్య అతిథిగా రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానం పీసీసీ అధ్యక్షుడిగా గౌడ సమాజిక తరగతికి చెందిన మహేశ్వర్ గౌడ్‌ను నియమాకం చేయడం గర్వకారణమన్నారు.



విద్యార్థి దశ నుంచి మహేశ్వర్ గౌడ్ చురుకైన, నిబద్ధత కలిగిన కార్యకర్తగా కొనసాగారన్నారు. గౌడ్‌లకు సముచిత ప్రాతినిధ్యం ఇచ్చినందుకు ఏఐసీసీ అధ్యక్షులు కార్గే, సహకరించిన సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు చెప్పారు. కాంగ్రెస్ ఎన్నికల మెనిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరును నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య, మాజీ ఎంపీపీ బూర్గు రవీందర్, మాజీ ఎంపీటీసీ కట్ల సుధాకర్, నాలం విజయ్ కుఆమర్, పీసీఎస్ వైస్ చైర్మన్ మేరుగు శ్రీనివాస్, బొడిగె వినయ్, రవి, బుర్ర ఆనందం, కక్కెర్ల కుమార్, బత్తిని సాంబయ్య పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి మెపా బియ్యం పంపిణీ

నవతెలంగాణ-నర్సంపేట

పట్టణంలోని సర్వాపురం ప్రాంతానికి చెందిన జెట్టి మొగిళి కుటుంబానికి ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ('మెపా') ఆధ్వర్యంలో బియ్యం అందించి సహాయం చేశారు. ఇటీవల మొగిళి అనారోగ్యంతో మృతి చెందగా అతని కుటుంబాన్ని సందర్శించి పరమార్శించారు.



ఈ సందర్భంగా మెపా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ మాట్లాడుతూ మొగిళి కుటుంబం పేదరికంలో దుర్భర స్థితిలో ఉందన్నారు. కుటుంబానికి మెపా అండదండగా ఉంటుందని, పిల్లలు అక్షిత, భవ్యశ్రీ ల విద్యా అవసరానికి విద్యావేత్త కేఎస్ఆర్ తగిన సహకారం అందించనున్నట్లు తెలిపారు. మెపా రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, డివిజన్ అధ్యక్షులు పెండ్యాల యాదగిరి, దోని చేరాలు, సింగారపు రామకృష్ణ, నీరటి రాజు, సందీప్, సతీష్ పాల్గొన్నారు.

గ్రామ స్థితిగతులపై కేరళ బృందం సమీక్ష

నవతెలంగాణ- ఏటూరునాగారం (ఐటీడీఏ)

తెలంగాణ పంచాయతీ పాలనపై మండల కేంద్రంలో గ్రామ పరిపాలన, స్థితిగతులు, నిధుల వ్యయం, ఖర్చులు, అభివద్ధిపై సెర్ప్ విభాగం కేరళ రాష్ట్ర బృందం కుటుంబ నేషనల్ రీసోర్స్ ఆర్గనైజేషన్(ఎన్ఆర్ఓ)కు చెందిన ప్రతినిదులు ఎండీ. సఫదార్, ప్రియాంక తోప్నో అధ్యయనం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఐసీడీఎస్, ఎంపీడీఓ కార్యాలయం, ఐటీడీఏ, రెవెన్యూ శాఖలకు చెందిన అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. గ్రామ స్థాయి అభివృద్ధి ప్రాణాళికలో భాగంగా లైన్ డిపార్ట్‌మెంట్‌పై ఆరా తీశారు. ఐకేపీ, ఎడ్యుకేషన్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీలో ఎవరిద్వారా పానల జరుగుతుందని, వాటికి ఉన్న హక్కులు, అధికారాల వివరాలను పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీఓ కుమార్, సీడీపీఓ ప్రేమలత, వైద్యాధికారిణి సుమలత, ఏటీడీఓ దేశిరాం, పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.



వైద్యం చేయడం లేదని పేషంట్ల ఆందోళన

మంగపేట ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యుల పనితీరుపై రోగుల అసంతృప్తి

ఓపీ రూములో సిబ్బందితో వైద్యురాలి సమావేశం

గంటల తరబడి పేషంట్ల ఎదురుచూపు

చర్యలు తీసుకోవాలని స్వచ్ఛంద సంస్థల డిమాండ్

నవతెలంగాణ-మంగపేట



పేదలకు మెరుగైన వైద్యం అందిస్తూ పేరు ప్రఖ్యాతలు పొందాల్సిన మంగపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రతినిత్యం గొడవల్లో నిలుస్తూ గందరగోళంగా మారుతుంది. మంగపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పలు గ్రామాల నుంచి బుధవారం వైద్యం కోసం సుమారు 60 మందికి పైగా రోగులు ఆసుపత్రికి తరలి వచ్చారు. పనివేళల్లో పని మానుకుని ఆసుపత్రి వైద్యురాలు వైశాలి సిబ్బందితో ఓపి రూములో సమావేశం ఏర్పాటు చేసుకోవడంతో ఉదయం 8గంటల నుంచి ఆసుపత్రి వద్ద వైద్యం కోసం నిరీక్షిస్తున్న రోగులకు మధ్యాహ్నం రెండున్నర దాటిన వైద్యం అందలేదు. దీంతో ఆసుపత్రికి వచ్చిన రోగులు వైద్యురాలు వైశాలి తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రోగులకు వైద్యం అందించడానికి ఉపయోగించాల్సిన ఓపి రూములో వైద్యురాలు వైశాలి తన సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేసి గంటల తరబడి సమావేశాన్ని కొనసాగించి వైద్యం కోసం ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి ఆసుపత్రికి వచ్చిన రోగులను ఉపేక్షించేలా చేసింది. తిండి తినక అనారోగ్యంతో వైద్యం కోసం వచ్చిన రోగులు వైద్యురాలి తీరుతో



ఓపిక నశించి స్థానిక సామాజిక సేవా సంస్థ జ్వాల యూత్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడల నరేష్‌కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన నరేష్ ఆసుపత్రికి చేరుకుని వైద్యురాలిని ప్రశ్నించారు. రోగులకు వైద్యం అందించ వలసిన సమయంలో సమావేశం ఏర్పాటు చేసుకొని నిర్లక్ష్యంగా వ్యవహరించి రోగుల ప్రాణాలతో చెలగాట మాడిన వైద్యురాలు వైశాలిపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని రోగులు డిమాండ్ చేశారు.

డీఎంఅండ్‌హెచ్‌ఓ పట్టించుకోవడం లేదు

కోడెల నరేష్ జ్వాలా యూత్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్



వైద్యురాలు వైశాలి తీరుపై ప్రజల నుంచి వచ్చిన అనేక ఫిర్యాదులను పలుమార్లు జిల్లా వైద్యాధికారి దష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదు. చూసిచూడనట్లుగా వ్యవహరించడం వల్లే ఆస్పత్రిలో వైద్యం అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్లిన కొంతమంది రోగులు తనకు మధ్యాహ్నం తనకు ఫోన్ చేసి వైద్యురాలు వైద్యం అందించడం లేదని చెప్పగా తాను ఆస్పత్రికి వెళ్లేటప్పటికి కూడా సమావేశంలో ఉన్నారు. దీంతో నేను రోగులకు అందించాలని నిలదీసి వెంటనే డీఎంహెచ్‌ఓకు ఫోన్ చేశాను. దీంతో డీఎంహెచ్‌ఓ కూడా ఓపీ రూములో సమావేశం పెట్టుకుంటే ఏమవుతుందని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. పనివేళల్లో పని మానుకుని సమావేశం ఏర్పాటు చేసుకుని రోగుల విలువైన కాలాన్ని వధా చేసిన ఉద్యోగులను దండించి సక్రమ మార్గంలో పెట్టాల్సిన జిల్లా వైద్యాధికారి వారికి అనుకూలంగా మాట్లాడడం విచారకరం. గతంలో ఆసుపత్రి సిబ్బంది సైతం వైశాలి తీరుపై డిఎంహెచ్‌ఓకి ఫిర్యాదు చేసినప్పటికీ ఆయన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ విషయంలో జిల్లా వైద్యాధికారి తన తీరును మార్చుకొని వైశాలిపై తక్షణం చర్యలు తీసుకోవాలి.

సిబ్బంది తీరు కలవరపెడుతుంది

గుండు నరేందర్ తిమ్మంపేట



ఆసుపత్రికి వచ్చే రోగులతో వైద్యురాలు ఆసుపత్రి సిబ్బంది వ్యవహరించే తీరు కలవరపెడుతుంది. నేను రక్త పరీక్షలకు వెళ్లగా రక్త పరీక్షలు చేసే అధికారి ఆలస్యం చేయడమే గాక ప్రశ్నిస్తే రెండు చేతులతో చేయాలా అని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నాడు. డబ్బులు లేకనే ప్రభుత్వాసుపత్రికి వస్తున్నాం. వీరితీరు ఇలాగే కొనసాగితే అప్పులు చేసైనా ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తుంది. జిల్లా అధికారులు స్పందించి సేవా దక్పథంతో పని చేసే వైద్యులను మాత్రమే ఈ ప్రాంతంలో నియమించాలి.

సకాలంలో వైద్యం అందడం లేదు

బొమ్మన బోయిన జయమ్మ గంపోనిగూడెం



వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్తే సకాలంలో వైద్యం అందడం లేదు. ఉదయం 9గంటలకు తన కొడుకు జ్వరంతో ఆసుపత్రికి వచ్చాడని, మధ్యాహ్నం దాటినా ఇంటికి రాకపోవడంతో తాను వెతుక్కుంటూ ఆసు పత్రికి వచ్చాను. అప్పటి వరకు ఏమి తినకుండా వచ్చిన తన కొడుకు కోసం జ్వరంతో ఉన్న తాను ఇంటికి వెళ్లి టిఫిన్ బాక్స్ పట్టుకొచ్చి తినిపించా. ఆసుపత్రికి వచ్చిన రోగులను సమయానికి వైద్యం అందిస్తే తాము సంతోషంగా ఉంటాం.

వరదల నష్ట వివరాల ప్రతిపాదనలు సమర్పించండి

నగర మేయర్ గుండు సుధారాణి

ఇంజనీరింగ్ అధికారులతో వరద నష్ట అంచనాపై సమీక్షా

నవతెలంగాణ-వరంగల్

భారీ వర్షాల వల్ల జరిగిన నష్టానికి సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో మేయర్ సమావేశమై వర్షాల వల్ల జరిగిన నష్టం, బల్దియా వ్యాప్తంగా మంచినీటి సరఫరా తదితర అంశాలపై డివిజన్ల



వారీగా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడు తూ ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న ఇళ్ల రహదారులు మంచి నీటి సరఫరా పైప్ లైన్లు తదితర నష్టాలపై డివిజన్ల వారీగా తక్షణమే ప్రతి పాదనలు సమర్పించాలని ఆదేశించారు. జిడబ్ల్యూఎంసీ పరిధిలోని అన్ని డివిజన్లకు సమాంతరంగా మంచినీటి సరఫరా జరగాలని, ముఖ్యంగా రాంపూర్, అండర్ రైల్వే గేట్ ప్రాంతాలలో నీటి సరఫరా అవరోధాల నియంత్రణకు రాంపూర్, ఏనుమా ముల ప్రాంతాల వద్ద సంపు నిర్మాణానికి ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని సూచించారు. నీటి సరఫరా కొనసాగే సమయంలో కరెంట్ సరఫరా లో అంతరాయం కలుగకుండా ధర్మ సాగర్ ఫిల్టర్ బెడ్‌లో ప్రత్యేకం గా జనరేటర్‌ను ఏర్పాటు చేయాలని మేయర్ కోరారు. ఈ సమావేశంలో ఎస్ఈలు ప్రవీణ్‌చంద్ర, రాజయ్య, ఈఈలు శ్రీనివాస్, మహేందర్, డీఈలు సంతోష్ బాబు, సారంగం, రవి కిరణ్, రంగారావు, శివానంద్, శ్యామ్‌మోహన్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

మిగిలిన గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య

నవతెలంగాణ-ములుగు

మిగిలిన గ్రామాల్లో వెంటనే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య తెలిపారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు, క్షేత్రస్థాయి సిబ్బందికి గూగుల్ మీట్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ ఇప్పటి వరకు



500గ్రామాలకు గాను 445గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించామని,మిగిలిన గ్రామాల్లో వైద్య శిబిరాలను,రెండు రోజులలో పూర్తి చేయాలని వైద్యాధి కారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ఇతర ఆరోగ్య కార్యక్రమాలైనా గర్భిణీ స్త్రీల నమోదును, జిల్లా లక్ష్యాన్ని 100కు 100 శాతం నమోదు చేయాలని ఆరోగ్య కార్యకర్తలకు ఆదేశించారు. తర్వాత వ్యాధి నిరోధక కార్యక్రమ సమీక్షలో, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు డ్యూలిస్టును పోర్టల్‌లో నమోదు చేయగా, కొంత మిగిలి ఉన్న డ్యూ లిస్టును,రాయిని గూడెం, వాజేడు ఆరోగ్య కేంద్రాలు, పోర్టల్‌లో తొందరగా నమోదు చేయాలని ఆదేశించారు.

గణపతి నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు

నవతెలంగాణ-రాయపర్తి

గణపతి నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా కట్టు దిట్టమైన ఏర్పాట్లను చేపడుతున్నట్లు వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య తెలిపార. బుధవారం మండల కేంద్రం శివారులోని మంచినీళ్ల చెరువును, మైలారం బ్యాలెన్స్ రిజర్వాయర్‌ను సందర్శించి వినాయక నిమజ్జనానికి కావాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జనం కోసం చెరువుల వద్ద తరలి వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్త వహించాలి అన్నారు. చెరువు కట్టలపై గుంతలను



పూడ్చాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో నిమజ్జనం కార్యక్రమం ముగుసేలా చూడాలని తెలిపారు. ఆయనతోపాటు రాయపర్తి తహశీల్దార్ శ్రీనివాస్, ఎస్సై శ్రావణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన

పర్వతగిరి : వర్ధన్నపేట పట్టణంలోని కోనారెడ్డి చెరువులో గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లును, పరిసర ప్రాంతాలను బుధవారం ఏసీపీ నరసయ్య పరిశీలించారు. ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా ముందస్తుగా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విజయ్ సాగర్, మున్సిపల్ చైర్మన్ అరుణ, కమీషనర్ జోనా, సిఐ శ్రీనివాస్ రావు, ఎస్సై ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రంలో 24గంటల వైద్య సౌకర్యం కల్పించాలి

సీపీఐ(ఎం) గ్రామ కమిటీ సభ్యుడు పల్లపు రాజు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 24గంటల వైద్య సౌకర్యం కల్పించేలా తీసుకోవాలని సీపీఐ(ఎం) గ్రామ కమిటీ సభ్యుడు పల్లపు రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పసర గ్రామంలో రాజు మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం విష జ్వరాలు విస్తతంగా ప్రబలుతున్న నేపథ్యంలో సమీప గ్రామాల ప్రజల తాకిడి అధికంగా ఉందని, పసర ప్రాథమిక



ఆరోగ్య కేంద్రంలో 24గంటలు నిరంతరాయంగా వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో ఒకే వైద్యుడు ఉండడం వల్ల పేషంట్ల తాకిడి అధికంగా ఉన్న నేపథ్యంలో పూర్తిస్థాయిలో వైద్య సేవలు ప్రజలు పొందలేక పోతున్నారని, ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆసుపత్రిని సాయంత్రం వరకే మూసి వేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సీజనల్ వ్యాధులను, జ్వర పీడితులు పడుతున్న ఇబ్బందులను దష్టిలో ఉంచుకొని జిల్లా వైద్యాధికారి వెంటనే స్పందించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24గంటలు నిరంతరాయంగా ప్రజలకు వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలన్నారు.

అటవీశాఖ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

ఎఫ్‌డీవో రమేష్

నవతెలంగాణ-ఏటూరునాగారం (ఐటీడీఏ)

అటవీశాఖలో పని చేస్తూ విధులు నిర్వర్తిస్తు అసువులుబాసిన అమరవీరుల తాగ్యాలు మరవలేనివని ఫారెస్టు డివిజనల్ అధికారి(ఎఫ్‌డీఓ) రమేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అటవీ శాఖ కార్యాల యంలో అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అమరు వీరుల చిత్రపటాలకు పూల మాలలు వేశారు.



అనంతరం గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఎఫ్‌డీఓ ప్రారంభించి మాట్లాడారు. అడవుల రక్షణ అందరి బాధ్యత అన్నారు. పర్యావరణం సమతుల్యత రావాలంటే ప్రతి ఒక్కరూ ఐదు మొక్కలను నాటాలన్నారు. అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి మండల కేంద్రంలోని రక్తనిధి కేంద్రాన్ని 27 యూనిట్లను అందజేశారు. అనంతరం రక్తదానం చేసిన రక్తదాతలకు అందరికి పండ్లు, సర్టిఫికెట్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌లు అబ్దుల్ రెహమాన్, షకీల్ పాషా, చంద్రమౌళి, బాలరాజు, మాళవి షీతల్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్‌లు నరేందర్, అప్సరున్నిసా, కొటేశ్వర్, శోభన్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ లు, బీట్ ఆఫీసర్ లు, బేస్ క్యాంప్ సిబ్బంది, ఆస్పత్రి సూపరింటెండెంట్ సురేష్‌కుమార్, రక్తనిధి సిబ్బంది మురళిబాబు, మల్లిక, నిర్మల, పవన్, ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సయ్యద్ వహీద్, మెరుగు హరీష్, ఖాజా పాషా,గండపల్లి సుకేష్, మహమ్మద్ మున్నా, నాగవత్ కిరణ్, ఖలీల్, అఖిల్ యాదవ్, సాయి, అండెకర్ నగేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐని కలిసిన బొంత శ్రీనివాస్

నవతెలంగాణ-చెన్నారావుపేట

నర్సంపేట పోలీసుస్టేషన్ నుంచి చెన్నారావుపేట పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వచ్చి శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన చెన్నారావుపేట ఎస్సై జి రాజేష్‌రెడ్డిని బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొంత శ్రీనివాస్ ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని పలు సమస్యల గురించి ఎస్సైతో శ్రీనివాస్ చర్చించారు. ఈ కార్యక్రమంలో పుప్పాల వెంకట్,రాజు పాల్గొన్నారు

నవతెలంగాణ 2
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
గురువారం | సెప్టెంబర్ 12, 2024 | www.navatelangana.com

ఐదు విడతల డీఏలు ఇవ్వకపోతే పోరాటమే

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు



నవతెలంగాణ-ఐనవోలు

పెండింగ్ లో ఉన్న ఐదు విడతల డీఏ లను వెంటనే విడుదల చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండం రాజు డిమాండ్ చేశారు. బుధవారం ఐనవోలు మండలంలో టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గరిమిళ్ళపల్లి, సింగారం, కొండపర్తి, ఐనవోలు ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశాల్లో మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా వెంటనే డీఏ లు ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలు వెంటనే ప్రకటించాలని, పీఆర్‌సీ కమిటీని వెంటనే అమలు చేయాలని, కేజీబీవీ సిబ్బందికి మినిమం టైం స్కేలు వర్తింపజేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఉద్యోగ , ఉపాధ్యాయులు నూతనంగా ఎన్నికైన ప్రభుత్వం పై అనేక ఆశలు పెట్టుకున్నారని, కానీ కొత్త ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క డీఏ కూడా ప్రకటించకపోవడం శోచనీయమని అన్నారు. ప్రభుత్వం వెంటనే డిఏలు ఈ నెలాఖరు వరకు ప్రకటించకపోతే ఉద్యోగ, ఉపాధ్యాయులు పోరాటాలకు సిద్ధంగా ఉన్నారన్నారు.

అలాగే పాఠశాలలకు గ్రాంట్‌లను వెంటనే మంజూరు చేయాలని, సర్వీస్ పర్సన్స్ నియామకానికి ఉత్తర్వులు ఇవ్వాలని, ఖాళీగా ఉన్న గెజిటెడ్ హెడ్మాస్టర్లు, స్కూల్ అసిస్టెంట్ ల పదోన్నతులకు ఉత్తర్వులు ఇవ్వాలని సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సిహెచ్ లింగారావు, తిరునహరి శ్రీనివాస్, ఐనవోలు మండల శాఖ బాధ్యులు బ్రహ్మాచారి, విజయభాస్కర్, రాము తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా శంకరయ్య

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయ యూనివర్సిటీ తెలుగు విభాగానికి చెందిన అధ్యాపకులు మంథని శంకరయ్య అంబేద్కర్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారిని రిజిస్ట్రార్ మల్లారెడ్డి, ప్రొఫెసర్ బన్న అయిలయ్య, ప్రొఫెసర్ వి.రామచంద్రం,ప్రొఫెసర్ తాళ్లపల్లిమనోహర్,పరిశోధకులు,విద్యార్థులు అభినందించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని సూర్యానాయక్ తండ గ్రామానికి చెందిన జరుపుల బాలు ఇల్లు ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా నేలమట్టమయింది. వారి పరిస్థితిని గమనించిన మాలోతు లింగనాయక్ బుధవారం సందర్శించి వారికి మనోధైర్యాన్ని అందించి రూ.5వేలు నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాలోతు బాషా, బలరాజ్, చరణ్, శోభన్, గణేష్, రాజు, సరోజన, రాకేష్, సునీల్, అనిల్, జీవన్, రాజు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

అన్నిదానాల కన్నా అన్నదానం మిన్న : ఎస్ఐ

నవతెలంగాణ-శాయంపేట



అన్నిదానాల కన్నా అన్నదానం గొప్పదని ఎస్సై సిహెచ్.ప్రమోద్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని కుమ్మరివీధిలో నూతన మిత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో మంగళవారం రాత్రి బాసాని భవాని-సాయితేజ్ దంపతులు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా ఎస్సై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బంటి, సాయి, చరణ్, సమీర్, సూర్య నాగరాజు పాల్గొన్నారు.

5వ డివిజన్‌లో అన్నదానం

హనుమకొండ చౌరస్తా : హనుమకొండ 5వ డివిజన్‌లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కోడిపాక గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో పూజా కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, సతీమణి నాయిని నీలిమరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 5వ డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, డివిజన్ అధ్యక్షులు స్రవంతి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

11క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-శాయంపేట



ప్రభుత్వం పౌర సరఫరాల శాఖ ద్వారా అందజేస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తుండగా 11క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని, టాటా ఏసీ ట్రాలీనీ పట్టుకొని సీజ్‌చేసి, ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సిహెచ్.ప్రమోద్‌కుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం పరకాల మండలం వెల్లంపల్లికి చెందిన ఎండి.తాజుద్దీన్ గ్రామాలలో ప్రజలవద్ద నుండి రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి రైస్ మిల్లులో ఎక్కువ ధరకు విక్రయించాలని గట్లకానిపర్తి గ్రామ శివారులో టాటా ఏసీ ట్రాలీ వాహనంలో రేషన్ బియ్యం అన్‌లోడింగ్‌కు సిద్ధంగా ఉందనే పక్కా సమాచారం మేరకు రేషన్ బియ్యాన్ని, ట్రాలీని అదుపులోకి తీసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు.

కందుల బండను సందర్శించిన కృష్ణమాదిగ

నవతెలంగాణ-సుబేదారి



న్యూశాయంపేట దండోరా హిల్స్ కందులబండాఏరియాను బుధవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ సందర్శించారు. కార్మికుల కుటుంబాలతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆర్డీవో వెంకటేష్‌కు పేదలకు ఇల్లు కట్టుకోవడం కోసం పట్టాలు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన కృష్ణమాదిగ మాట్లాడుతూ తాత ముత్తాతల నుండి బండ కొట్టిన మాదిగ బిడ్డలకు ఇల్లు దక్కాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ జాతీయ నాయకులు మంద కుమార్‌మాదిగ, వేల్పుల సూరన్న మున్నూరుకాపు, జన్ను దినేష్‌మాదిగ, మందరాజు, బండారి సురేందర్, హనుమకొండ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ, చాతల్లా శివ, మంద స్వరాజ్, మంద వర్ధన్, కందులబండ కార్మిక పెద్దలు పాల్గొన్నారు.

గ్రామీణ మౌలిక వసతులపై అవగాహన అవసరం

- ఎస్ఆర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ డీన్ భూపాల్ రాజు

నవతెలంగాణ-హసన్‌పర్తి



గ్రామీణ ప్రాంత మౌలిక వసతులపై ప్రతీ ఒక్కరికి అవగాహన అవసరం అని ఎస్ఆర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ డీన్ భూపాల్ రాజు అన్నారు. కమలాపూర్ మండలంలోని గూడూరులో ఎస్సార్ యూనివర్సిటీకి చెందిన అగ్రికల్చర్ విద్యార్థులు గ్రామీణకృషి, అనుభవ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక సదస్సు డాక్టర్ భూపాల్ రాజు మార్గదర్శకత్వంలో సదస్సు నిర్వహించారు.పిఆర్ఏ సదస్సులో వ్యవసాయ విద్యార్థులు పిఆర్ఏ ప్రాథమిక ఉపయోగం సేవా రూపకల్పన, వాటాదారులకు జవాబు దారితనం, న్యాయవాద అభ్యాస కార్యక్రమాల కోసం ప్రాథమికంగా వికేంద్రీకరణ, సాధికారత సూత్రాలను కలిగి ఉంటుందన్నారు. పిఆర్ఏ అనేది ప్రభుత్వ, అభివృద్ధి చెందిన సంస్థలచే సాంప్రదాయకంగా తీసుకున్న ప్రణాళిక, నిర్ణయాధికారం పాత్రను లక్ష్య సమూహం లేదా సమాజానికి బదిలీ చేసే ఒకవ్యాయామంగా పరిగణించ బడుతుందని విద్యార్థులు తెలియజేశారు. ఈ సదస్సులో రావేపో కో-ఆర్డినేటర్ శ్రీకర్, రాథోడ్ లాల్, శ్రావ్య, దివ్య , శ్యామ్, ఏఈఓ ప్రశాంత్, మాజీ సర్పంచ్ అంకతి సాంబయ్య, రైతులు నద్దునూరి భద్రయ్య, పిల్లలవెంకటేశ్వర్లు, రాజయ్య, వెంకటేష్, చిన్న, కృష్ణ పాల్గొన్నారు.

కేయూ భూముల అక్రమాలపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయ యూనివర్సిటీ భూముల అక్రమాలపై వచ్చిన ఫిర్యాదుల మేరకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు యూనివర్సిటీ భూములపై విచారణ చేసినట్లు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, రెవెన్యూ, ల్యాండ్ సర్వే ఆఫీసర్స్ తెలిపారు. 229 సర్వే నంబర్‌లో తనిఖీలు చేసి 6.15 ఎకరాల భూమికి సరిహద్దులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భౌతికంగా యూనివర్సిటీ బౌండరీలను పరిశీలించారు. ప్రహరీగోడ నిర్మించిన యజమాన్యాల భూముల పత్రాలను పరిశీలించినట్లు పేర్కొన్నారు. 214 సర్వే నంబర్‌లో మరోసారి సర్వే చేస్తామని చెప్పారు.1980లో సర్వే నంబర్ 236లో భూమి కొనుగోలు చేసి ఇండ్లు నిర్మించుకొని జీవిస్తున్నామని భూ బాధితులు తెలిపారు. యూనివర్సిటీ భూములకు, తాము ఉంటున్నా భూములకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు.

ఐనవోలులోనే ఎంపీడీవో కార్యాలయం ఏర్పాటు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి



నవతెలంగాణ-ఐనవోలు

హనుమకొండలో ఉన్న ఎంపీడీవో కార్యాలయాన్ని ఐనవోలు మండల కేంద్రానికి మార్చి అక్కడ నుండే విధులు నిర్వహించాలని, జఫర్‌గడ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న వెంకటాపురం, గర్నెపెల్లి గ్రామాలను ఐనవోలు పోలీస్ స్టేషన్ పరిధిలోకి మార్చాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హనుమకొండ సుబేదారిలోని వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కేఆర్. నాగరాజును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నిమండల కేంద్రాల్లో ఎంపీడీవో ఆఫీసు నుండి విధులు నిర్వహిస్తున్నాయి. కానీ ఐనవోలు మండల ఎంపీడీవో కార్యాలయం హన్మకొండ లోని వడ్డేపల్లి నుండి నిర్వహించడం సరైంది కాదని, ప్రజలు తమ అవసరాల కోసం 25 నుండి 30 కిలోమీటర్ల దూరం రావలసి వస్తుందని వారు అన్నారు.

మండలం ఏర్పడి సుమారు పదేళ్లు కావస్తున్నా ఎంపీడీవో కార్యాలయం హనుమకొండలో ఉండడం సరైనది కాదని అన్నారు. వెంటనే ఎంపిడిఓ కార్యాలయాన్ని మండల కేంద్రానికి మార్చాలని డిమాండ్ చేశారు. ఐనవోలు మండలంలో ఉన్న వెంకటాపురం గర్నెపల్లి గ్రామాలు సుమారు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న జఫర్‌గడ్ మండల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉండడం అక్కడికి ప్రజలు వెళ్లాలంటే సరైన రవాణా మార్గం లేదని ఏదైనా ఘటన జరిగితే పోలీసు అధికారులు రావడానికి సుమారు 40నిమిషాల నుండి 1 గంట పడుతుందని అన్నారు. ఐనవోలు పోలీస్ స్టేషన్‌కు ఈ రెండు గ్రామాలు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని వీటిని ఐనవోలు పోలీస్ స్టేషన్ పరిధిలోకి తీసుకురావాలని గతంలో జిల్లాఉన్నత అధికారులు మంత్రుల దృష్టికి తీసుకెళ్లామని అయినా సమస్య పరిష్కారం కాదని అన్నారు.

ఈ సమస్యలను ఈనెల 17 వరకు ఎమ్మెల్యే స్పష్టమైన హామీ ఇచ్చి పరిష్కరించాలని లేకుంటే 18 నుండి ప్రజలందరినీ కలుపుకొని ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవరెడ్డి, వరికాల్ గోపాల్‌రావు, కాడబోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి

- కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల హనుమకొండలో పనిచేస్తున్న కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ కార్మికులను క్రమబద్ధీకరణ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ జాతీయ కమిటీ నిర్ణయం మేరకు ఆసుపత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగ కార్మికులపై హనుమకొండలో బుధవారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా రాగుల రమేష్ మాట్లాడుతూ కార్మికులు గత 25ఏళ్లుగా తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారని, పనికి తగ్గ వేతనాన్ని ఇవ్వడం లేదని, అదనపు పనులతో కార్మికులను శ్రమదోపిడి చేస్తున్నారన్నారు. కాంట్రాక్టర్ రూ.15,500లు వేతనం ఇవ్వాల్సి ఉండగా రూ.11వేలు మాత్రమే వేతనాలు చెల్లిస్తూ కార్మికుల పొట్ట కొడుతున్నారన్నారు. ఈఎస్ఐ పీఎఫ్ ను పూర్తిస్థాయిలో కార్మికుల ఖాతాల్లో జమచేయడం లేదన్నారు. కార్మికులకి మౌలిక సదుపాయాలు హాస్పటల్లో లేవని అధికారులు సూపర్ వైజర్స్ వేధింపులు వున్నాయని సర్వేలో వెల్లడయ్యాయని రమేష్ తెలిపారు. పని భారం పెరిగినందున సెక్యూరిటీ శానిటేషన్ పేషెంట్ కేర్ కార్మికుల సంఖ్యను అవుట్‌సోర్సింగ్ సిబ్బందిని పెంచాలని రమేష్ డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారం కోసం ఈనెల 28న కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్, హెల్త్‌ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ జీఎంహెచ్ అధ్యక్షులు కళావతి, ప్రధాన కార్యదర్శి అనిల్, పుష్పమాల, కోమల, రమ, సాబేరా, రజిత, శారద, వంశీ, రాజేష్, సదానందం, కరుణ, శ్యామల, కార్మికులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ సంక్షేమ బోర్డు పథకాలు బీమా కంపెనీలకు అప్పగించవద్దు



నవతెలంగాణ-నయీంనగర్

తెలంగాణ ప్రభుత్వం భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలను బీమా కంపెనీలకు అప్పగించవద్దని భవన నిర్మాణకార్మిక సంఘం (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి టి.ఉప్పలయ్య అన్నారు. హనుమకొండ జిల్లాలో పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికసంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం టి. ఉప్పలయ్య అధ్యక్షతన బుధవారం రాంనగర్‌లోని సుందరయ్య భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఉప్పలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంక్షేమానికి అమలు చేస్తున్న ప్రమాదమరణం, సహజ మరణం, శాశ్వత అంగవైకల్యం, పాక్షిక అంగవైకల్యం ఈ నాలుగు సంక్షేమ పథకాలను, ఇన్సూరెన్స్ కంపెనీలకు టెండర్ల ద్వారా అప్పగించి, ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పుకోవాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించి నిధులను దారి మళ్లించకుండా, కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని, ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వకుండా పథకాలను ప్రభుత్వమే కార్మికులకు అందించాలని ఆయన కోరారు.

ఈనెల 11 నుండి 16వరకు అన్ని భవన నిర్మాణ లేబర్‌అడ్డాల్లో కార్మికులతో సంతకాల సేకరణ చేయించాలని, 18న హనుమకొండ జిల్లా డిసిఎల్, కలెక్టర్ ఆఫీస్‌ముందు ధర్నా నిర్వహించాలని, 20,21, 22 తేదీల్లో లేబర్‌అడ్డాల్లో మైక్ ప్రచారం నిర్వహించాలని, 23న హైదరాబాద్ లేబర్ కమిషనర్ ఆఫీస్ ధర్నాకి వేలాదిగా తరలివెళ్లాలని ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న సిఐటియు భానోత్ వెంకన్న, ఏఐటీయూసి జక్కు రాజుగౌడ్, బీఆర్‌టియు ఎంజాల మల్లేశం, బిఎస్‌ఆర్‌కేఎస్ పనికర్ల కుమార్, కాకతీయ భవన నిర్మాణ కార్మిక సంఘం వేల్పుల రవీందర్, టిఎన్‌టియుసి కుసుమ శ్యామ్, ఏఐసీటియు మంద భద్రయ్య, బిఓసిఆర్‌డబ్ల్యుయు రాజ్‌కుమార్, 8 కార్మిక సంఘాల నాయకులు ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగిందని తెలిపారు.

ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ గత ఆగస్టు 21న టెండర్లు పిలవడం, 27న టెండర్లు నిర్వహించడం జరిగిందని, ఇప్పటికే ప్రభుత్వం ఈ అనాలోచిత విధానానికి వ్యతిరేకంగా అన్ని కార్మికసంఘాలు, కార్మికులు భగ్గు మంటున్నాయన్నారు. అందుకే ఈనెల 10 నుండి 23 వరకు రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా అనేక కార్యక్రమాలకు పిలుపునివ్వడం జరిగిందని, కార్మికులతో కార్మిక సంఘాలతో నిమిత్తం లేకుండా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం భవననిర్మాణ సంక్షేమపథకాలను ప్రైవేటు కంపెనీలకు అప్పచెప్పకుండా, ప్రభుత్వమే సంక్షేమ బోర్డు ద్వారా అమలుచేయాలని, లేనట్లయితే గత ప్రభుత్వాలకు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని కార్మిక సంఘాలు తీవ్రంగా హెచ్చరించాయి. ఈ కార్యక్రమంలో అశోక్, యాకయ్య, మల్లేశం, సంపూర్ణ, అనిత, ఎండి.అజీముద్దీన్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన రెవెన్యూ చట్టం రైతులకు ఉపయోగపడేలా ఉండాలి

నవతెలంగాణ-నడికూడ



ప్రభుత్వం రూపొందిస్తున్న నూతన రెవెన్యూచట్టం రైతులకు ప్రయోజనాలు చేకూర్చేదిగా మాత్రమే ఉండాలని ఉపయోగపడేలా మాత్రమే ఉండాలని తెలంగాణ రైతురక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు అన్నారు. కొన్నేళ్లుగా రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ భూములు అనుభవిస్తున్న రైతులు ఆ భూములపై హక్కులు లేక ఇబ్బంది పడుతున్నారని హనుమకొండ డిఆర్‌ఓ గణేష్‌కు కిషన్‌రావు మెమోరాండం అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు వ్యవసాయ భూములపై హక్కు పత్రాలులేక ప్రభుత్వం నుండి అందే సహాయాన్ని అందక అనేక ఇబ్బందులుపడుతూ తహశీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ల ఆఫీసుల చుట్టూ అనేకమంది రైతులు తిరగలేక ఇబ్బందికి గురవుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ పాల్గొన్నారు.

వేలేరులో 'రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్' శిక్షణ

నవతెలంగాణ-వేలేరు

విద్యారంగంలో నూతనోదయాన్ని చూపించే లక్ష్యంతో 'సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్' వారు రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్ (రియా) పేరిట వేలేరు పాఠశాలలో విద్యార్థులకు శిక్షణ నిచ్చారు. ఈ సందర్భంగా జి.రాజన్న మాట్లాడుతూ కార్యక్రమం విజయవంతంగా ప్రారంభం కావడానికి డీఈవో వాసంతి, జిల్లా విజ్ఞాన అధికారి శ్రీనివాసస్వామి మద్దతు ముఖ్యంగా నిలిచిందన్నారు. జిల్లాలో 11 పాఠశాలలు ఎంపిక కాగా మండలం నుండి జెడ్పిహెచ్ఎస్ వేలేరు పాఠశాల ఎంపికైందన్నారు. 7,8,9,10 తరగతుల నుండి 140 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. శిక్షణలో కాకతీయ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ విద్యార్థులు శిక్షణ కర్తలుగా వ్యవహరించారు. విద్యార్థులు రోబోటిక్స్ ప్రాథమిక సూత్రాలను నేర్చుకున్నారన్నారు. విద్యార్థులందరికీ సర్టిఫికెట్లు, పాఠశాలకు రోబోటిక్స్ కిట్స్ అందజేయబడ్డాయని తెలిపారు. సోహం అకాడమీ ప్రతినిధులు మాట్లాడుతూ మా లక్ష్యం రోబోటిక్స్ విద్య ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకతను, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడమని తెలిపారు. ఎన్టీటీ డేటా సీఎస్ఆర్ మద్దతుతో నిర్వహించబడుతోందని పాఠశాల విద్యార్థులకు ఆధునిక రోబోటిక్స్ శిక్షణను అందించడంలో కీలకపాత్ర పోషిస్తోందని తెలిపారు.



ఈ కార్యక్రమంలో రోబోటిక్స్ ఇంచార్జ్ జ్ఞానేశ్వర్, ఉపాధ్యాయ బృందం, సిఆర్పి మొగిలిచెర్ల శ్రీనివాసు,రోబోటిక్స్ కో-ఆర్డినేటర్లు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

నష్టం వివరాలను వెంటనే అందించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-సుబేదారి

ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన జరిగిన నష్టానికి సంబంధించిన వివరాలను వెంటనే సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత శాఖల అధికారులతో భారీ వర్షాల వలన కలిగిన నష్టం అంచనాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులను భారీవర్షాల వల్ల జరిగిన నష్టానికి సంబంధించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాకు రూ.3 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని వర్షాల వల్ల కలిగిన నష్టానికి ఈ నిధులను వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. సంబంధితశాఖల అధికారులు జరిగిన నష్టం వివరాలు, ఏయే పనులకు ఎన్ని నిధులు అవసరమో తగిన ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని కోరారు. నష్టం జరిగిన ప్రాంతాలలో త్వరగా పనులను ప్రారంభించి వాటిని పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, ఆర్‌అండ్‌బి ఈఈ సురేష్‌బాబు, పంచాయతీరాజ్ ఈఈ శంకరయ్య, డీఈవో వాసంతి, జిల్లా పశుసంవర్ధక శాఖ జెడి వెంకట్ నారాయణ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఈఈ రాజయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

గణేష్ విగ్రహ నిమజ్జన స్థల పరిశీలన

నవతెలంగాణ-పరకాల



ఈనెల 16న గణేష్ విగ్రహ నిమజ్జన ఏర్పాట్లను మున్సిపల్ అధికారులు , పాలకుల ఆధ్వర్యంలో చేయు సందర్భంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ నరసింహ పట్టణంలోని కనుపర్తి చలివాగు ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ విగ్రహ నిమజ్జన సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టే విధంగా రోడ్డు మరమ్మతులతోపాటు కరెంటు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మడికొండ సంపత్‌కుమార్, సారయ్య, శనగరపు రజినినవీన్, సానిటరీ ఇన్స్పెక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కటాక్షపూర్ చెరువును పరిశీలన ...

ఆత్మకూరు : వినాయక నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా బుధవారం కటాక్షపూర్ చెరువును తహశీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, సిఐ ఆర్.సంతోష్‌కుమార్‌లతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ నెల 16న జరుగు వినాయక నిమజ్జన ఏర్పాట్లకు చేరువు కట్ట ప్రదేశంను చదును చేయడం, జేసిబి ఏర్పాటు చేయడం మొదలగు ఏర్పాట్లను పూర్తి చేయుటకు పంచాయతీ కార్యదర్శికి సూచించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ డిఇ వేణుగోపాల్, స్థానిక పంచాయతీ కార్యదర్శి అరుణ, ఫీల్డ్ అసిస్టెంట్ ఒన్నెల చిన్ని, జీపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీమా పాలసీలతో కుటుంబానికి రక్షణ

- ఎల్ఐసి పరకాల బ్రాంచ్ చీఫ్ మేనేజర్ విశ్వనాథన్

నవతెలంగాణ-శాయంపేట



ఎల్ఐసీ అందిస్తున్న బీమా పాలసీలతో కుటుంబానికి రక్షణ ఉంటుందని ఎల్ఐసి పరకాల బ్రాంచ్ చీఫ్‌మేనేజర్ విశ్వనాథన్ అన్నారు. మండల కేంద్రంలోని ఎస్ వికేకే ఫంక్షన్‌హాల్‌లో బుధవారం మండల స్థాయి ఏజెంట్ల సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఎల్ఐసి ప్రవేశపెట్టిన జీవన్ లాబ్, జీవన్ ఆనంద్, జీవన్ ఉమాంగ్, జీవన్ ఉత్సవ్ లాంటి మరెన్నో పాలసీలు ఈనెల 31 తో గడువు ముగుస్తున్నాయని, వచ్చే నెలలో సరికొత్త పాలసీలు రాబోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ అరుణ్ మిత్ర, డెవలప్మెంట్ ఆఫీసర్ మల్లికార్జున్, ఏజెంట్లు బాల్నే తిలక్‌బాబు, దూదిపాల బుచ్చిరెడ్డి, వేముల కుమారస్వామి, అయిలి శ్రీనివాస్, అక్కపల్లి రాజు, దుబాసి రవి, బలభద్ర హైమావతి, గట్టు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-కమలాపూర్



రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల అభివృద్ధికి పెద్దపీట అభినందనీయమని అఖిల భారత పద్మశాలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సీఎం ఇటీవల నేతకార్మికుల రుణమాఫీ, నేతకార్మికుల త్రిఫ్ట్ సహాయచెక్కులపంపిణీ, హ్యాండ్లూమ్ టెక్నాలజీ క్యాంపస్ కు శ్రీకారం చుట్టడం శుభపరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, రాష్ట్ర కార్యదర్శి తవుటం రవీందర్, ప్రధాన కార్యదర్శి కేదాశి వెంకటేశ్వర్లు, పోరండ్ల రమేష్, వెంగళ వేణుగోపాల్, తుమ్మ శోభన్‌బాబు, నల్లసత్యం, పులికంటి రాజేందర్, సంతోష్‌రాజ్, వెంగళ బాలకృష్ణ, కేడిసిసి డైరెక్టర్ పోరండ్ల కృష్ణ ప్రసాద్, మండల కమిటీ అధ్యక్షులు బొప్ప శివశంకర్, దాసి శంకరయ్య, సామల దామోదర్, మెండు రమేష్, ఆడేపు విజయ తదితరులు పాల్గొన్నారు.

రూ.938లకే విద్యుత్ మీటర్ : ఏఈ

నవతెలంగాణ-దామెర

ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏఈ గుర్రం రమేష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి ఉచిత పథకంలో భాగంగా మండలంలోని సింగరాజుపల్లి ఎస్సీకాలనీలో అక్రమ విద్యుత్ పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్రమ విద్యుత్ వాడటం చట్టరీత్యా నేరమని తెలిపి విద్యుత్ మీటర్ లేని వారు ప్రభుత్వం అందించే రూ.938లకే విద్యుత్ మీటర్ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. విద్యుత్ మీటర్ కోసం పాస్‌ఫోటో, ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్‌కార్డుజిరాక్స్, ఇంటి పన్ను జిరాక్స్ తో పాటు 938 రూపాయలను గ్రామాల్లో అందుబాటులో ఉన్న విద్యుత్ సిబ్బందికి ఇచ్చి రసీదు తీసుకోవాలని తెలిపారు.

అనంతరం ప్రభుత్వం ఈనెల 17 నుండి చేపట్టే ప్రజా పాలన కార్యక్రమంలో గృహజ్యోతి పథకానికి దరఖాస్తు చేసుకొని 200 యూనిట్ల ఉచిత కరెంటు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ సిహెచ్ చందన, ఆర్సి అపర్ణ, ఏఎల్‌ఎం కష్ణ, మనోహర్, రాజశేఖర్, రఘు, వేణు, రజనీకాంత్, ప్రజలు పాల్గొన్నారు.

సింగరేణి రీజినల్‌స్థాయి షటిల్, టీటీ, బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

- ప్రారంభించిన ఇన్‌చార్జి జీఎం వెంకటరామిరెడ్డి



నవతెలంగాణ -కోల్‌బెల్ట్

సింగరేణి వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో రీజినల్‌స్థాయి(భూపాలపల్లి ఏరియా అండ్ ఆర్‌జి-3) టేబుల్ టెన్నిస్, బాల్ బాడ్మింటన్, షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు జరిగాయి. భూపాలపల్లి ఏరియా ఇన్‌చార్జి జీఎం టి వెంకటరామ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని, ప్రతిభ కనబరచాలని, కోల్ ఇండియా స్థాయిలో సింగరేణి పతాకాన్ని ఎగురవేయాలని సూచించారు. భూపాలపల్లి ఏరియాకు, ఆర్ జి త్రీకీ జరిగిన టేబుల్ టెన్నిస్, షటిల్ బ్యాడ్మింటన్ పోటీలలో భూపాలపల్లి ఏరియా విజేతగా నిలిచి, కంపెనీ స్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ మారుతి, డీవై పీఎం రాజు, సీనియర్ పీఓ శ్రవణ్ కుమార్, ఏఐటీయుసి నాయకులు రామ చందర్, ఐఎన్టీయూసీ నాయకులు జోగ బుచ్చయ్య, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

సీఐ నరేష్ కుమార్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వాహనదారులు సరియైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని సీఐ నరేష్‌కుమార్ తెలిపారు. భూపాలపల్లి పోలీస్‌స్టేషన్ పరిధి ఆటో డ్రైవర్లకు యజమానులకు మోటార్ వాహనాల చట్టాలపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్ మాట్లాడుతూ... ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ సరైన లైసెన్సు, ఆటో రిజిస్ట్రేషన్ పత్రాలు కలిగి ఉండాలని ట్రాఫిక్ నియమ నిబంధనలు విధిగా పాటించాలని సూచించారు. మద్యం తాగి వాహనం నడపవద్దని అన్నారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని ప్రమాదాలకు బారిన పడొద్దని సూచించారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఆటోలకు టాప్ నెంబర్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీకేంద్రంలో పోషణ మాసం



నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని ఎడపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ వమాసం కార్యక్రమాన్ని సీడీపీఓ రాధిక ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రీస్కూల్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. అక్షరాలను చదివించి శబ్దాలతో కూడిన అక్షరాలను గుర్తించడంతోపాటు ప్రీస్కూల్ కార్యక్రమాలు సిలబస్ ప్రకారం నిర్వహించాలని అన్నారు. కథకు అనుగుణంగా భావవ్యక్తీకరణ ప్రయోగాల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నాగరాణి, అంగన్‌వాడీ టీచర్ జ్యోతిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మహా అన్నదానం

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని గుడివాడలో శ్రీరామ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి మండపం వద్ద బుధవారం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఎస్సై రేఖ అశోక్, మాజీ జెడ్పీటీసీ మోటపోతుల శివశంకర్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మహా అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. గోరంట్ల జ్యోతి పూర్ణచందర్ మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ యువజన సంఘం కమిటీ సభ్యులు తాళ్లపల్లి గోవర్ధన్‌గౌడ్, మామిండ్ల వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి సాయి, హర్ష ప్రశాంత్‌గౌడ్, పొడిశెట్టి వినయ్, ప్రణయ్, దూలం సుజిత్‌కుమార్, మార్కా చింటూ, తరుణ్, ఓడపల్లి సురేందర్, సాయి, రత్నాకర్, బండారి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

నోట్ బుక్స్, పెన్నులు అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్లలో శ్రీసాయివాణి విద్యానికేతన్ ప్రయి వేటు పాఠశాల విద్యార్థులకు బుధవారం దాతలు నోట్ బుక్స్, పెన్నులు అందజేశారు. ఇదే పాటశాలలో ప్రాథమిక విద్యను చదివి ఉద్యోగం సా ధించిన రేపాల పద్మ హరీష్ కూతురు రేపాల శ్రీజ చేతుల మీదుగా వి ద్యార్థులకు బాసరలో పూజలు చేయించిన విద్యాసామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సంపత్‌రావు పాల్గొన్నారు.

నిమజ్జన స్థలంను సీఐ పరిశీలన



నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని ఘనప సముద్రం చెరువులో వినాయకుని నిమజ్జనం స్థలాన్ని బుధవారం చిట్యాల సీఐ డి మల్లేష్, ఎస్సై రేఖ అశోక్ పరిశీలించారు. విద్యుత్, రెవెన్యూ, పంచాయత్ రాజ్ అధికారులతో నిమజ్జనం రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు ఏర్పాట్ల గురించి చర్చించారు. నిమజ్జనం ప్రాంతంలో సింగరేణి రిస్క్ టీమ్, భారీ క్రేన్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. నిమజ్జనం చేసేవారు క్యూ లైన్లు పాటించి నిమజ్జనం చేయాలని కోరారు.

కాళేశ్వర ముక్తేశ్వర ఆలయంలో గణపతి హోమం

నవతెలంగాణ-మహాదేవపూర్



వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరంలో బుధవారం ప్రధాన అర్చకులు త్రిపురారి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చక స్వాములు గణపతి హెూమం, పూర్ణాహుతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం దేవస్థానం ప్రసాదశాలలో ప్రత్యేక అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి ఎ మారుతి, సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, మాజీ ధర్మకర్తలు, ప్రజా ప్రతినిధులు, కాళేశ్వరం గ్రామస్తులు, సందర్శకులు పాల్గొన్నారు.

హడావిడి పనులు... మళ్లీ భారీ గుంతలు !

నాగులమ్మ టు తాడిచెర్ల ప్యాచ్ వర్క్ పనుల్లో నాణ్యత కరువు

- ప్రయాణికులకు తప్పని పాట్లు

నవతెలంగాణ-మల్హర్‌రావు

జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలోని నాగులమ్మ దేవాలయం నుంచి తాడిచెర్ల వరకు ప్రధాన రోడ్డు ప్యాచ్ వర్క్ పనులు హడావుడితో చేశారు. దీంతో నాణ్యత నవ్వుల పాలైంది. పగుళ్లు పడిన రహదారి నిర్మాణానికి తాడిచర్ల ఉపరితల గని (సిఎస్సార్) సీనరేజ్ ఫండ్ కింద టీఎస్ జెన్కో అధికారులు రూ.కోటి నిధులు మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఆ నిధులను ఆర్అండ్‌బీ శాఖకు మళ్లించి ఓ కాంట్రాక్టర్‌తో రోడ్డు ప్యాచ్ వర్క్ పనులు చేయించారు. కానీ, రోడ్డు ప్యాచ్ వర్క్ పనుల్లో నాణ్యత ప్రశ్నార్థకంగా కనిపిస్తోంది. కాగా రూ.కోటి మంజూరైన నిధులను ఆర్అండ్‌బీశాఖ అధికారులు, కాంట్రాక్టర్ కుమ్మక్కై మల్లారం ఆరెవాగు బ్రిడ్జి నుంచి మూడున్నర కిలోమీటర్ల వరకే ఈ పనులు చేపట్టారనే ఆరోపణలొస్తున్నాయి. తాడిచెర్ల ఓసీపీ బ్లాక్-1 భూపాలపల్లి కేటీపీపీ చెల్పూర్ కు తరలించే బొగ్గు లారీల రవాణాతో పగుళ్లు పడిన ప్రధా న రహదారి బీటీ రోడ్డు పూర్తిగా భారీ గుంతలు యధా తథంగా కనిపిస్తున్నాయి. ఈ గుంతల్లో ప్యాచ్ వర్క్ చేసినా ఎక్కడి గుంతలు అక్కడే అన్న చందంగా మారింది. పనులు సాధారణంగా జరిగాయా ? నిబంధనలకు విరుద్ధంగా జరి గాయా ? అధికారులు పర్యవేక్షణ చేశారా ? లేదా గుత్తేదారు ఇచ్చే మామూళ్లకు తలొగ్గారా అనే ? సందేహాలు వ్యక్తమ వుతున్నాయి.

మల్లారం ఆరేవాగు బ్రిడ్జి నుంచి మూడున్నర కిలోమీటర్ల వరకే పనులు నిర్వహించారు. నాలుగు నెలల కిందట రహదారి పగుళ్లను పూడ్చే పనుల్ని కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా చేపట్టడంతో మళ్లీ పగుళ్లు ఏర్పడ్డాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆర్అండ్ బీ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే ఈ దుస్థితి నెలకొందని స్థానికులు ఆరోపిస్తున్నారు. గుంతలు పడిన ప్రదేశంలో మూడు లేయర్ల తారుపూత వేయాల్సి ఉండగా సగం వరకు వేసి మిగతా సగం వేయకుండానే కాంట్రాక్టర్ చేతులెత్తేశారని మల్లారం గ్రామస్తులు వాపోతున్నారు.

అరకోటి రూపాయలదాకా లూటీ...





ప్యాచ్ వర్క్ పనులకు పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ హయాంలో రూ.2కోట్లు మంజూరు. చేయాలని జెన్కో అధికారులకు సూచించారు. అయితే మల్లారం ఆరేవాగు నుంచి తాడిచెర్ల ఎంపీడీఓ కార్యాలయం వరకు రూ.1కోటి నిధులు మంజూరు చేశారు. ఆరెవాగు బ్రిడ్జి నుంచి తాడిచర్ల ఎంపీడీవో కార్యాలయం వరకు 5 కిలో మీటర్లు ఉన్న రోడ్డును దాదాపు మూడున్నర కిలోమీటర్ల వరకు చేపట్టిన పనుల్లో నాణ్యత లోపించిందని ఆరోపణలొస్తున్నాయి. రూ.కోటి నిధుల్లో నుంచి రూ. 79లక్షలు కాంట్రాక్ట్ చేసిన పనులకు ఖర్చయినట్లు ఆర్ అండ్‌శాఖ అధికారులు చూపించడం విస్మయం కలిగి స్తోంది. టీఎస్ జెన్కో అధికారులు ఇచ్చిన రూ.కోటితో కాం ట్రాక్టర్, ఆర్అండ్‌బీ శాఖ అధికారులు కుమ్మక్కై అంతంత మాత్రంగా పనులు చేసి అరకోటి రూపాయలు లూటీ చేసినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి పర్యవేక్షించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

అధికారులు గుత్తేదారు కుమ్మక్కు

రోడ్డు నిర్మాణ పనులు చేపట్టిన గుత్తేదారు ఆర్అండ్ బి అధికారులతో కుమ్మక్కై హడవిడితో పనులు చేపట్టారు.పనుల్లో నాణ్యత లేకపోవడంతో రోడ్డుపై గుంతలు యదాతదంగానే ఉన్నాయి.ప్రయాణికులు సురక్షితంగా ప్రయాణించాలనే జెన్కో లక్ష్యం గుత్తేదారు,అధికారుల నిర్లక్ష్యంగా నిరుగారింది.

-అక్కల బాపుయాదవ్,
ప్రజా సంఘాల నాయకుడు

పనులు చేయకుంటే ఎందుకున్నట్టు ?

- గైర్హాజరైన జిల్లా అధికారులపై చర్యలు తీసుకోవాలి : ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- సింగరేణి క్వార్టర్స్‌లో పారిశుద్ధ్యం అధ్వానం - మున్సిపల్ కమిషనర్‌పై ఎమ్మెల్యే ఆగ్రహం

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లాకలెక్టర్, ఎమ్మెల్యే చెప్పినా పనులు చేయకపోతే మున్సిపల్ కమిషనర్ ఎందుకు ఉన్నట్లు అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మున్సిపల్. కమిషనర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సిగ్గెం వెంకటరాణి అధ్యక్షతన మున్సిపల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. సీఎస్ఆర్ నిధులు ఈ ప్రాంత అభివృద్ధికి వినియోగించాలని అన్నారు. కార్మికుల నివాస గృహాలకు నీటి ట్యాంకులు ఏర్పాటు చేయాలని తెలిపారు. సింగరేణి సంస్థ గనుల ఏర్పాటులో ప్రజాభిప్రాయ సేకరణలో ఆ ప్రాంత అభివృద్ధి భాద్యత మేము తీసుకుంటామని చెప్పి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. సింగరేణి పరిధి వార్డుల్లో వ్యర్థాలు తొలగించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. సర్వసభ్య సమావేశానికి జీఎం ఎందుకు రాలేదని, వాళ్లు రాని సమావేశం నిర్వహించడం దండగేనని మండిపడ్డారు. మున్సిపల్, సింగరేణి ఒకరి మీద ఒకరు పెట్టుకుని నాలుగున్నరేండ్లుగా వ్యర్థాలు తీసిన పాపాన లేదని అన్నారు. నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. మున్సిపల్ ఆస్తుల పరిరక్షణకు ఐరన్ ఫెన్సింగ్ వేయాలని సూచించారు. చెరువు శిఖాల్లో అనుమతివ్వడంపట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మీకు లేదా అంటూ కమిషనర్ ను ప్రశ్నించారు. కుక్కలు, కోతుల బెడద తీర్చేందుకు గతంలో కౌన్సిల్ ఆమోదం తెలిపినా ఎందుకు పట్టించుకోవడం లేదని అన్నారు. మొక్కలు పెంచాల్సిన బాధ్యత చేపట్టాలని ఆదేశించారు. స్వచ్ఛ వాహనాల ఇన్సూరెన్స్‌లో నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్‌శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లి సిబ్బంది కొరత లేకుండా చూస్తామన్నారు. డివైడర్లలో చెట్లు నరికించి తిరిగి మొక్కలు పెట్టరా అని మండిపడ్డారు. హెూర్డింగ్స్ ఏర్పాటుకు అనుమతులు జారీ చేయాలని, రహదారులపై పశువులు సంచరించకుండా నియంత్రణ చేయాలని ఆదేశించారు. మున్సిపల్ సర్వసభ్య సమావేశానికి ఆబ్కారీ శాఖ నుండి కానిస్టేబుల్ వస్తారా... మీ అధికారి ఎందుకు రాలేదని, ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయాలు చేపట్టాలని సిండికేట్ బంద్ కావాలని ఆదేశించారు. గంజాయి, డ్రగ్స్‌ను అరికట్టాలని సూచించారు. పరిమితికి మించి లోడుతో వెళ్తున్న ఇసుక లారీలపై చర్యలు తీసుకోవాలన్నారు. రహదారుల ప్రమాదాల్లో మరణించిన నివేదికలు ఆధారంగా సరిహద్దులో వేయింగ్ మిషన్ ఏర్పాటు చేసేందుకు సభలో ఏకగ్రీవంగా ఆమోదించారు. భూపాలపల్లిలో ప్రతి వారం పశువుల సంత నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. సంత ఏర్పాటుకు సభ ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. జంతువధ శాలను వినియోగంలోకి తేవాలని, వధ చేసే జంతువులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా పశు సంవర్ధక శాఖ అధికారులు తనిఖీలు చేయాలని అన్నారు. అంబేద్కర్, రాజీవ్ గాంధీ,.ప్రొఫెసర్ జయశంకర్ అలాగే మంజూర్ నగర్‌లో కూడళ్లు ఏర్పాటు చేయుటకు అంచనాలు వేసి టెండర్లు పిలవాలని సూచించారు. కోనో కార్పస్ మొక్కల స్థానంలో తిరిగి మొక్కలు పెంచాలన్నారు. అన్ని వార్డుల్లో స్వచ్ఛ వాహనాలు ద్వారా ప్రతి ఇంటి నుండి వ్యర్థాలు సేకరణ జరగాలని అన్నారు. స్విమ్మింగ్ పూల్ ఏర్పాటుకు సింగరేణి సంస్థ ద్వారా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏదేని ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తేవాలని అన్నారు. దేవాలయాల వద్ద మాంసాహార, మద్యం దుకాణాలు తొగించాలని అన్నారు. పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరంగా జరగాలన్నారు. ఇండ్ల మీద నుండి వెళ్లిన 12కేవీ విద్యుత్తు లైన్ మార్చేం దుకు చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్ కార్యాలయం ముందు పాత్రికేయులకు ఇచ్చిన ఇండ్ల స్థలాలకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలన్నారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ తీరు మారకుంటే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి వైస్ చైర్మెన్ హరీశ్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం అండగా ఉంటుంది

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుందని తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య అన్నారు. మండలంలోని అడ్వాలపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన ఇప్ప రాజయ్య కుటుంబాన్ని చైర్మన్ పరామర్శించి, అధైర్య పడొద్దు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు నాయక్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రాజునాయక్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్‌గా శిలపాక నరేష్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ఐసా జిల్లా కన్వీనర్ గా చిలపాక నరేష్‌ను నియమించినట్లు సీపీఐఎంఎల్ లిబరేషన్ జిల్లా కన్వీనర్ మారపల్లి మల్లేష్ తెలిపారు. పెండింగ్ స్కాలర్షిప్స్ పూర్తిస్థాయిలో చెల్లించాలని రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా మండల గ్రామీణ కమిటీల ఏర్పాటు రాష్ట్రస్థాయిలో నిర్మాణం చేస్తున్నామని అన్నారు. భూపాలపల్లి జిల్లాలో ఐసా జిల్లా కన్వీనర్ గా శిలపాక నరేష్ కో కన్వీనర్‌గా చెరిపెళ్ళ విజయ్ నియమిస్తూ జిల్లా కమిటీ సభ్యులుగా ఎండి జియా, నిమ్మల కుమారస్వామి, అల్లూరి చందు, ఒంటేరు ఫ్రేమ్, మంగలపల్లి మహేష్, చింటూ, రేణిగుంట్ల రాజేష్, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తామని అన్నారు.

బీసీ కుల గణనపై హైకోర్టు తీర్పు హర్షణీయం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

బీసీ కుల గణనపై హైకోర్టు తీర్పును హర్షిస్తున్నామని మూడు నెలల్లో బీసీ కుల గణన పూర్తీ చేసి నివేదిక సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించడం పట్ల తెలంగాణ బీసి సంక్షేమ సంఘం జయశంకర్ జిల్ల అధ్యక్షుడు శేఖర్ నాని హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ తీర్పును తక్షణమే అమలు చేయాలని కోరారు. సమగ్ర కుల గణన లెక్కలను నోటిఫై చేసి దాని ప్రాతిపదికగా తీసుకొని అధికారికంగా ప్రకటించాలని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని సూచించారు. లేదంటే బీసీలందరూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ ఎత్తున పోరాటం చేపడతామని హెచ్చరించారు.

గణేష్ మండపాల్లో అన్నదాన కార్యక్రమాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్లలోని కాపురంపల్లి ఓసిపి బ్లాక్-1లో బొగ్గు తవ్వకాలు చేపట్టిన ఏఎమ్మార్ కంపెనీ ఆధ్వర్యంలో క్యాంపులో కొలువుదీరిన గణేష్ మండపంలో బుధవారం ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి,మైన్ మేనేజర్ మూర్తి, పిఆర్ఓ మల్లేష్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. వేంకటేశ్వర స్వామి ఆలయంలోని గణేష్ మండలంలోని వినాయకు డుకి వివిధ రకాల రంగుల వస్త్రంతో అలంకరణ చేశారు. వివిధ గ్రామాల్లో కొలు వుదీరిన గణేష్ మండపాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

IN THE COURT OF THE I-ADDL. DISTRICT JUDGE AT WARANGAL
E.P.NO. 709 OF 2022
IN
ARB NO. 2954 OF 2017

Between:
Shriram City Union Finance Limited.. ...DHR
And
Sangu Govardhan Reddy and others ...JDR

Jdr-2) Budde Sadanandam, S/o. Sammaiah, Occ : Filter at KTK-I Incline at SCCLtd., Bhupalpally (m) of Jayashankar Bhupalpally(D), EMP ID :- 2798154

Whereas DHR above E.P for recovery of Award Amount against you for relief of SALARY ATTACHMENT of you, these to give you notices that you are to appear before this court in person or by a pleader on this 19th day of September 2024 At 10.30 A.M. To show cause why execution should not be granted.

// BY ORDER OF THE COURT //
NALLELLA SURENDER
NALLELLA SUHAS
Date:10.9.2024 Advocate for Dhr.

IN THE COURT OF THE I-ADDL. DISTRICT JUDGE AT WARANGAL
E.P.NO. 335 OF 2023
IN
ARB NO. 120 OF 2012

Between:
Shriram City Union Finance Limited. Having it's Branch Warangal - 2, It's Authorised Signatory ...DHR
And
Sadanandam Malyala and others ...JDR

Jdr-2) Redya Boda, S/o. Chandu, Occ: SGT at ZPHS, Bhupalpally,Jaya shankar Bhupalpally Dist. #: Madana puram, Gudur Mandal, Warangal Dist.

Whereas DHR above E.P for recovery of Award Amount against you for relief of SALARY ATTACHMENT of you, these to give you notices that you are to appear before this court in person or by a pleader on this 17th day of October 2024 At 10.30 A.M. To show cause why execution should not be granted.

// BY ORDER OF THE COURT //
NALLELLA SURENDER
NALLELLA SUHAS
Date:10.9.2024 Advocate for Dhr.



మున్సిపాలిటీని అన్నివిధాలా అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి

రానున్న రోజుల్లో భూపాలపల్లి మున్సిపాలిటీని అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి కుందూరుపల్లి, భాస్కరగడ్డలో బుధవారం టీయూఎ ఫ్ఐడీసీ నిధులు రూ.1కోటితో సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభిం చారు. పట్టణవాసుల దాహార్తి తీర్చేందుకు ఇటీవల అమృత్ పథకం-2.0 ద్వారా రూ.18.99కోట్లతో ఓ హెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాం కుల నిర్మాణం ఇది వరకే చేపట్టినట్లు తెలిపారు. రోజురోజుకు పట్టణం విస్తరిస్తున్న నేపథ్యంలో, భవిష్యత్తులో పట్టణ వాసులకు తాగునీటి కష్టాలను తీర్చేం దుకు కృసి చేస్తున్నట్లు తెలిపారు. రెండు చోట్ల సీసీ, డ్రైనేజీ పనులను నాణ్య తతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. జెడ్పీ సీఈవో విజయలక్ష్మి, మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు, మున్సిపల్ కమిషనర్ టి రాజేశ్వర్,, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజల రవీందర్, బానోతు రజిత జుమ్మలాల్, కాంగ్రెస్ నేతలు బుర్ర కొమురయ్య, అంబాల శ్రీనివాస్ సాంబ మూర్తి, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడా మైదానం, గ్రంథాలయం ఏర్పాటు చేయాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం



కాటారం డివిజన్ పరిధిలో క్రీడా మైదానం, గ్రంథాలయం ఏర్పాటు చేయాలని, క్రీడాకారులకు ఉచితంగా క్రీడా కిట్లు ఇవ్వాలని, అలాగే పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ కోరారు. బుధవారం కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రీడలకు సంబంధించి కాటారం డివిజన్ పరిధిలో క్రీడాకారులు ఆటలు ఆడేందుకు క్రీడా మైదా నాలు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు, విద్యావంతులకు, గ్రంథాల యం ఏర్పాటు చేయాలన్నారు. దీంతోపాటు కాటారం డివిజన్ పరిధిలో ని వాసాలకు ఆనుకొని ఉన్న వైన్ షాపును నివాసాలకు దూరంగా 200 మీట ర్ల పరిధిలో ఏర్పాటు చేయాలన్నారు. మండల పరిధిలోని ప్రజలకు సురక్షిత మంచినీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కలెక్టర్ ను శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ విపత్తుగా ప్రకటించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి



అకాల వర్షం కారణంగా రైతాంగం ప్రజలు అతలాకుతమయ్యారని జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవన్ లో జరిగిన సీపీఐ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా ప్రాణ నష్టం ఆర్థిక నష్టాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటిం చాలని డిమాండ్ చేశారు. ఖమ్మం, వరంగల్, భూపాలపల్లి, మహబూబాబా ద్, జనగామ, ఇతర జిల్లాల్లో చెరువులకు గండ్లు పడి పంట నష్టం జరిగిందన్నారు. వందలాది ఇండ్లు మునిగిపోయాయని అన్నారు. మహబూబాబాద్ రైల్వే ట్రాక్ దెబ్బతిని రైళ్ల రాకపోకలు బంద్ కావడం జరిగిందన్నారు. వర్షాల కారణంగా కొన్ని జిల్లాలలో మొత్తం పంటలు,ప్రాణ నష్టం జరిగినా కేంద్రం ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి ఆర్థిక సహకారం చేయలేదన్నారు. రాష్ట్రం లో అకాల వర్షాలకారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేసి కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించి రూ.10వేల కోట్లు తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి సొతుకు ప్రవీణ్, కృతరాజ్ సతీష్, నెరెల్ల జోసెఫ్, జోగేశ్, పీక రవి, కాంతారావు, తిరుపతి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సవరించిన ప్రొవిజనల్ జాబితా ప్రదర్శన

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్టు పోస్టులకు సంబంధించిన సవరించిన ప్రొవిజనల్ జాబితాను విడుదల చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవీందర్ బుధవారం తెలిపారు. సవరించిన ప్రొవిజనల్ జాబితాను ఈనెల 12 నుండి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నోటీసు బోర్డులో ప్రదర్శిస్తామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశాల మేరకు ఎన్హెచ్ఎం స్కీంలో ఉన్న వివిధ క్యాడర్లలోని 32 పోస్టులకు సంబంధించిన ఖాళీలను భర్తీ చేసేందుకు గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ కు సంబంధించి దరఖాస్తు చేసిన అభ్యర్థుల రివైజ్డ్ ప్రొవిజనల్ జాబితా కార్యాలయంలో ప్రదర్శనతో పాటు తమ అధికార వెబ్సైట్లో చూడొచ్చన్నారు. ఎవరికైనా ఏవైనా అభ్యంతరాలు ఉంటే సరైన పత్రాలతో ఈనెల 17 వరకు డిఎంహెచ్ఓ కార్యాలయంలో సంప్రదించాలని, 12 నుండి 17 వరకు అన్నీ పని దినాలలో ఉదయము 10:30 నుండి సాయంత్రం 5 వరకు కార్యాలయంలో సంప్రదించాలని ఆయన సూచించారు.

మున్సిపాలిటీ నిధులపై ఆడిట్ చేయించాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జనగామ మున్సిపాలిటీలో రూ.100 కోట్ల నిధుల ఖర్చుపై గత కొన్ని సంవత్సరాలుగా పర్యవేక్షణ లేకుండా పోయిందని సదరు నిధులపై ఆడిట్ చేయించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ ను బుధవారం జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి యాచారం కర్ణాకర్ కోరారు. ఈ మేరకు కలెక్టరేట్లోని కలెక్టర్ కార్యాలయంలో కర్ణాకర్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. జనగామ మున్సిపాలిటీలో గతఆరేళ్లుగా రూ.100 కోట్ల నిధులను ఆడిటింగ్ చేయకుండా లెక్కలు దాచడంలో ఉన్న అంతర్యం ఏమిటో ప్రజలకు తెలివాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ జనగామ మున్సిపాలిటీలో అధికారపక్షం, ప్రతిపక్షం అనసే తేడా లేకుండా కౌన్సిలర్ లు, అధికారులు అందరూ కలిసి కొన్ని సంవత్సరాల నుండి ఆడిటింగ్ చేయకుండా మున్సిపల్ సమావేశాలలో రసాభాస చేసి విషయాన్ని పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. ఆడిటింగ్ చేయాలని ఎవరు డిమాండ్ చేయడం లేదు అని అన్నారు. విజిలెన్స్ అధికారులు రెండుసార్లు తనిఖీలు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, తనిఖీల వివరాలు వెల్లడించలేదని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో చేస్తున్న అభివద్ధి పనులలో నాణ్యత ఉండడం లేదుని, ఇప్పటికైనా కలెక్టర్ చొరవ తీసుకొని ఆడిటింగ్ చేపించి నిజానిజాలను వెలికి తీయాలని, ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కమిటీ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు ముక్క వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక విద్య ఎంతో సులభమైనది

- **ఓపెన్ స్కూల్స్ కో-ఆర్డినేటర్ మురాల శంకర్ రావు**

నవతెలంగాణ-జనగామ



సార్వత్రిక విద్య ఎంతో సులభమైనదని, వరంగల్ ఉమ్మడి జిల్లా ఓపెన్ స్కూల్స్ కోఆర్డినేటర్ మురాల శంకర్ రావు అన్నారు. ఓపెన్ స్కూల్ ప్రాధాన్యతపై అవగాహనలో భాగంగా బుధవారం జనగామలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధర్మకంచ లో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్ , ఇంటర్లో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్, బ్రోచర్ ను మండల నోడల్ అధికారి రాజేందర్, పీజీహెచ్‌ఎం శ్రీనివాసరావులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కో-ఆర్డినేటర్ మాట్లాడు తూ సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, మహిళలు,వివిధ వత్తి పను ల వారు తమకు ఇష్టమైన సబ్జెక్టులను ఎంపిక చేసుకొనే అవకాశం ఉందన్నారు.

ఆదివారాలు, సెలవు దినాలలో ముఖా ముఖి తరగతులకు హాజరై కోర్సు పూర్తి చేయవచ్చని అన్నారు. మండల నోడల్ అధికారి రాజేందర్ మాట్లాడుతూ ఓపెన్ టెన్త్, ఇంటర్లలో ప్రవేశాలు పొందగోరే అభ్యర్థులు అధ్యయన కేంద్రాల కోఆర్డినేటర్లను సంప్రదించి వారి సూచనల మేరకు ఆన్లైన్లో సంబంధిత రుసుము చెల్లించి ప్రవేశాలు పొందాలని సూచించారు. ప్రవేశాలకు అపరాధ రుసుం 10వ తరగతికి రూ.100లు, ఇంటర్‌కు రూ.200లతో అక్టోబర్ 3 తేదీవరకు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భూపతి, చంద్రశేఖర్ రావు, లింగం, అనిత, నిర్మల, సందీప్, సతీష్, యోగిశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి

చెరువులను పరిశీలించిన వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య

నవతెలంగాణ-పాలకుర్తి



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 16 నుండి నిర్వహించే గణేష్ నిమజ్జనాలను గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు ప్రశాంతంగా జరుపుకోవాలని వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య సూచించారు. బుధవారం పాలకుర్తితో పాటు దర్దేపల్లిలో చెరువులు, కుంటలను తహసిల్దార్ శ్రీనివాస్, ఎస్సై మోడం సాయి ప్రసన్న కుమార్ తో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపి నర్సయ్య మాట్లాడుతూ నిమజ్జనాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. నిమజ్జనాలు చేసే సందర్భంలో ఈత వచ్చేవారు మాత్రమే చెరువులు, కుంటల్లోకి వెళ్లాలని, చిన్నపిల్లలను వెంట తీసుకువెళ్లరాదని సూచించారు. గణేష్ నవరాత్రి ఉత్సవ నిర్వహణ కమిటీలు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాకేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : మండలంలోని గణేష్ నిమజ్జనాల స్థలాలను ఎంపీడీవో, డిప్యూటీ తహశీల్దార్, సీఐ, ఎస్ఐలు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జనం కొరకు ఏర్పాటు చేయాల్సిన ప్రదేశాలను గుర్తించి అక్కడ తీసుకోవాల్సిన బాధ్యతల గురించి సీఐ సీ.కిరణ్‌కుమార్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జన సమయంలో డీజే లను వాడవద్దని, వివిధ వీధుల గుండా వెళ్లేటప్పుడు కరెంటు వైర్‌లను గమనిస్తూ వెళ్లాలని కోరారు. చెరువుల వద్దకు వెళ్లేటప్పుడు నీళ్లు ఎక్కువగా ఉన్నా ప్రాంతంలో వెళ్ళకూడదని అన్నారు.

మహిళా వర్సిటీకి ఐలమ్మ పేరు పెట్టడంపట్ల హర్షం

తెలుగువర్సిటీకి సోమనాథుని పేరుకై ప్రభుత్వానికి విజ్ఞప్తి

నవతెలంగాణ-పాలకుర్తి



భూమికోసం, భుక కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం వీరోచితంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం దేశానికే ఆదర్శంగా నిలిచింది. విసునూరు దేశముఖ్, రజాకార్ గుండాల ఆగడాలను ఎదిరించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మకు అరుదైన గౌరవం దక్కింది. ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వమే అధికారికంగా వర్ధంతి, జయంతి వేడుకలను నిర్వహించేందుకు సమాయత్తమయింది. 39వ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని హైదరాబాదులో జరిగిన వర్ధంతి వేడుకలకు హాజరైన సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో గల కోఠి మహిళా యూనివర్సిటీకి ఐలమ్మ పేరు పెట్టడం పాలకుర్తి నియోజకవర్గం గర్వకారణం. యూనివర్సిటీకి ఐలమ్మ పేరు పెట్టడం పోరాట యోధురాలికి అరుదైన గౌరవందక్కింది. యూనివర్సిటీకి ఐలమ్మ పేరు పెట్టడం పట్ల ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీరెడ్డిలతో పాటు పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

తెలంగాణ రైతాంగ సైదా పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ పేరును మహిళా విశ్వవిద్యాలయానికి పెడతామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని పాలకుర్తిలోని సోమనాథ కళాపీఠం బుధవారం స్వాగతించింది. ఇదే స్ఫూర్తితో తెలుగు విశ్వవిద్యాలయానికి తెలంగాణ ఆదికవి, సామాజిక విప్లవ కవి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టాలని సోమనాథ కళాపీఠం బాధ్యులు వీరమనేని వెంకటేశ్వర్ రావు, శంకరమంచి శ్యాంప్రసాద్, రాపోలు సత్యనారాయణ, మార్గం లక్ష్మినారాయణ, ఇమ్మడి దామోదర్, జక్కుల రవీందర్, మామిండ్ల రమేష్ రాజా, రాపాక విజయ్, రాపాక రమేశ్, బజ్జూరి వేణుగోపాల్, రాపోలు వెంకటేశ్వర్లు, గుమ్మడిరాజుల సాంబయ్య మేరుగు మధుసూదన్, గూడూరు లెనిన్ ప్రభుత్వాన్ని కోరారు.

కూలిపోయిన బ్రిడ్జి నిర్మించాలని ఎమ్మెల్యే కడియంకు వినతి

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండలంలోని నెల్లుట్లలో స్మశాన వాటికకు వెళ్ల దారిలో గన్నేరుల బాయి దగ్గర ఉన్న బ్రిడ్జి ఇటీవల కురిసిన వర్షాలకు భారీ వరదలకు కూలిపోవడంతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కలిసి బ్రిడ్జి నిర్మించాలనికాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బత్తిని అశోక్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యం లో సుమారు 100 మంది రైతులు, గొర్ల కాపరులు, సీనియర్ నాయకులు, యువజన నాయకులు ఎమ్మె ల్యే కడియం శ్రీవారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. వారు వెంటనే స్పందించి పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ తో చర్చించి అంచనా వ్యయం సుమారుగా రూ.50 లక్షలకు వేయడం జరిగింది. ఆ పనులు వీలైనంత తొందరగా చేపట్టాలని పంచాయతీరాజ్ శాఖ వారిని ఆదేశించారు. కలిసిన వారిలో నెల్లుట్ల గ్రామ ప్రజలు ఉన్నారు.

ఓటర్ల సవరణ జాబితాకు సహకరించాలి : కలెక్టర్





నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సవరణ చేపడుతున్న ఓటర్లజాబితాకు వివిధ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషాషేక్ కోరారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో ఓటర్ల జాబితా సవరణపై అధికారులు, అఖిలపక్ష పార్టీ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లాలో ఓటరు సవరణ ప్రక్రియకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. 18 ఏళ్లనిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు 20 నుంచి బూత్ స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాలవారిగా ఇంటింటికి వెళ్ళుతూఓటరు ధృవీకరణ చేపడతారన్నారు. ఓటరు జాబితాలో అవసరమైనచోట పాత ఫోటోలను తొలగించి ఓటర్ల నూతన ఫోటోలు అప్లోడ్‌కు, పేర్లలో తప్పులను సవరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. 2024 అక్టోబర్ 18 వరకు కొనసాగుతుందన్నారు. అక్టోబర్ 29న ముసాయిదా (డ్రాఫ్ట్)ఓటర్ జాబితా విడుదల ఉంటుందని, నవంబర్ 28 వరకు అభ్యంతరాల స్వీకరించడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 24వ తేదీన అభ్యంతరాలను, ఓటర్ క్లెయిమ్స్‌ను పూర్తి స్థాయిలో స్వీకరిస్తామన్నారు. 2025 జనవరి 1 నాటికి ఓటర్ జాబితా సవరణ తో పాటు18 ఏళ్లనిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ ఓటరు జాబితాలో నమోదుకు చర్యలు తీసుకుంటామన్నారు. జనవరి 6, 2025 న తుది ఓటరు జాబితా రూపకల్పనకు చర్యలు తీసుకుంటున్నందున పార్టీ ప్రతినిధులు తమ వంతు పూర్తి సహాయ సహకారాలను అందించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో ఎలక్షన్ తహసీల్దార్ శ్రీకాంత్, డిటి గంగామణి, రాజకీయ పార్టీల ప్రతినిధులు బంగి భాస్కర్, రావెల రవి, విజయ్‌భాస్కర్, అజయ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి పథకం సమాచారపత్రం ఆవిష్కరణ

అభయహస్తం కార్యక్రమం ద్వారా కేవలం రూ. 500కే గ్యాస్ సిలిండర్ను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన మహాలక్ష్మి పథకానికి సంబంధించిన సమాచార పత్రం ప్రతి లబ్ధిదారులకు చేరవేయాలని కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి కలెక్టర్ మహాలక్ష్మి పథకం సమాచార పత్రాలను చూపుతూ మాట్లాడారు. ఈ పథకం ద్వారా మహిళా సాధికారత దిశగా ముఖ్యంగా దారిద్య రేఖకు దిగువన ఉన్న వారిపై ఆర్థిక భారం తగ్గించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకి సమాచార పత్రాన్ని అందిస్తుందని, ఇందులో భాగంగా జనగామ జిల్లాలో 76,430 మంది లబ్ధిదారులకు సమాచార పత్రాలు వచ్చాయాని, వీటిని గ్రామాల్లో రేషన్‌డీలర్లు, పంచాయతీ కార్యదర్శులచే అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎస్ఓ సరస్వతి, ఏసీఎస్ఓ ఇర్ఫాన్ హైమద్ ఖాన్, డీటీ సీఎస్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

గర్భిణీ, బాలింత, పిల్లలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

నవతెలంగాణ-జనగామ



గర్భిణీలు బాలింతలు పిల్లలు పౌష్టిక ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని జనగామ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పి.వసంత అన్నారు. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా జనగామ మండలంలోని వడ్లకొండ ప్రాజెక్టులోని గానుగుపహాడ్, వడ్లకొండ అంగన్వాడి సెంటర్లలో పోషణమాసం కార్యక్రమ అవగాహన సదస్సు గర్భిణీ, బాలింతలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లో ఇచ్చే ఆహారంతో పిల్లలు ఆరోగ్యం బాగుంటుందన్నారు.తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రతగా, పరిసర ప్రాంతాలలో శుభ్రంగా ఉంచాలన్నారు. టీకాల గురించి అవగాహన తీసుకురావాలని వివరించారు. అనంతరం వారితో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నమ్రుత, పంచాయతీ సెక్రెటరీ మనోహర్, అంగన్వాడీ టీచర్లు దడిగ పద్మ, రాజేశ్వరి, రమాదేవి, శారద, లక్ష్మీదేవి, లక్ష్మి, ఆశా వర్కర్లు ఇందిరా, సునీత తదితరులు పాల్గొన్నారు.

ఉత్తేజపరిచిన వీర తెలంగాణ సాయుధ పోరాట వీధినాటిక



- **పీఎన్‌ఎం కళాకారులకు ప్రజల అభినందనలు**
- **శౌర్యయాత్రతో ప్రజల్లో నూతన ఉత్తేజం**

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ రైతంగ సాయిధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతిని పురస్కరించుకొని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా పాలకుర్తిలో శౌర్యయాత్రలో ప్రజానాట్య మండలి కళాకారులు ప్రదర్శిం చిన వీర తెలంగాణ సాయుధ పోరాటం వీధి నాటిక ప్రజలను ఉత్తేజపరిచింది. సాయుధ పోరాట తీరుతెన్నులను ప్రజానాట్యమండలి కళాకారులు కళ్లకు కట్టినట్లు ప్రదర్శించడంతో పాలకుర్తి ప్రజలు కళాకారులను అభినందించారు. శౌర్యయాత్రతో ప్రజల్లో నూతన ఉత్తేజ నింపింది. శౌర్య యాత్ర కళ ప్రదర్శన ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. అందుబాటులో ఉండి కళా ప్రదర్శనను చూడలేక పోయామని, సాయుధ పోరాట దృశ్యాలను చూడకుండా ఏదో కోల్పోయినట్టు అనిపిస్తుందని ప్రజలు అక్కడక్కడ చర్చించుకుంటున్నారు.

కళా ప్రదర్శన వీడియోల ద్వారానైనా తెలంగాణ సాయుధ పోరాట దశ్యాలను చూసి తప్తి పడతామని, వీడియోలను వాట్సప్‌గ్రూపులలో ప్రదర్శించే విధంగా కళాకారులు కృషి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రజానాట్యమండలి రాష్ట్రకమిటీ కళ ప్రదర్శన కోసం వీడియోలను విడుదల చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పాలకుర్తిలో బీఆర్‌ఎస్‌కు బిగ్‌షాక్ ..!?

- **కారు దిగనున్న ఎర్రబెల్లి అనుచరులు**
- **పాలకుర్తి మాజీ సర్పంచ్ యాకాంతరావు రాజీనామా**
- **అదే బాటలో మరికొందరు**
- **హస్తం పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం**
- **ఈనెల 13న ముహూర్తం**
- **నష్ట నివారణకై రంగంలో దిగిన మాజీ మంత్రి**



నవతెలంగాణ-పాలకుర్తి

2023 అసెంబ్లీ, 2024 పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌పార్టీ ఘోర పరాజయం పాలుకావడంతో బీఆర్ఎస్ పార్టీకి వరుసగా బిగ్‌షాక్‌లు తగులుతున్నాయి. బీఆర్‌ఎస్‌కు చెందిన ముఖ్య నాయకులతో పాటు తాజా మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు ఆ పార్టీకి గుడ్ బై చెప్పి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రధాన అనుచరులు బీఆర్‌ఎస్ పార్టీని వీడి హస్తం గూటికి చేరారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి ప్రధాన అనుచరుడు,పాలకుర్తి తాజా మాజీ సర్పంచ్, రైతు బంధు సమితి మాజీ మండల అధ్యక్షులు వీరమనేని యాకాంతరావు కారు దిగేందుకు బుధవారం ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి పార్టీ అధిష్ఠానానికి, మాజీ మంత్రి దయాకర్ రావుకు రాజీనామా లేఖను పంపించారు. అదే బాటలో కారు దిగేందుకు మరికొం తమంది నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు సమాయత్తమవుతున్నారు. ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిల సమక్షంలో ఈనెల 13న హస్తం గూటికి చేరేందుకు ముహూర్తం ఖరారు చేసుకున్నారని సమాచారం. పాలకుర్తి నియోజకవర్గంలో కష్టపడిన కార్యకర్తకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రాధాన్యత ఇవ్వకపో వడంతో మనస్థాపానికి గురైన ఎర్రబెల్లి ప్రధాన అనుచరులు బీఆర్ఎస్‌కు బిగ్‌షాక్ ఇస్తున్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి 15ఏళ్ల పాలకుర్తి నియోజకవర్గం రాజకీయ ప్రస్థానంలో ఐదేళ్లు టీడీపీ ఎమ్మెల్యేగా, పదేళ్లు అధికార పార్టీ ఎమ్మెల్యేగా అందులో ఒక పర్యాయం మంత్రిగా పని చేసినా కార్యకర్తల కష్ట సుఖాలను పంచుకో వడంలో నిర్లక్ష్యం చేశారనే విమర్శలు ఉన్నాయి. మాజీ మంత్రిగా ప్రతిపక్షంలో ఉండగా ఎలా పట్టించుకుం టాడని అనుమానాలు కార్యకర్తల నుండి వ్యక్తమవుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రధాన అనుచరులు కారు పార్టీని వీడేందుకు సిద్ధపడటంతో నష్ట నివారణ చర్యల కోసం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు రంగంలోకి దిగినట్లు సమాచారం. పాలకుర్తి నియోజకవర్గం వర్గాన్ని బీఆర్ఎస్ రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్ది నియోజకవర్గంలో స్థానిక సంస్థలఎన్నికల్లో కాంగ్రెస్ 100శాతం విజయం సాధించేందుకు ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిలు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం. ఏదిఏమైనా పాలకుర్తిలో బీఆర్ఎస్ పార్టీని వీడేందుకు మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ముఖ్య కార్యకర్తలు రంగం సిద్ధం చేసుకుంటున్నారని సమాచారం.

ట్రాన్స్ కో డీఈఈని కలిసిన పద్మశాలీలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

డివిజనల్ ఇంజనీర్ ఆపరేషన్ కార్యాలయ నిర్వహణ అధికారి, డీఈఈ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన గడ్డం గణేష్ ను పద్మశాలి సంఘం నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి చింతకింది కష్ణమూర్తి నేత, నియోజకవర్గ చేనేత ఐక్యవేదిక ఇన్చార్జి, చిల్పూర్ మండల అధ్యక్షులు గజ్జెల దామోదర్ నేత, సీనియర్ పాత్రికేయులు మామిడాల వెంకటేశ్వర్లు, చిల్పూర్ మండల ఉపాధ్యక్షులు బండారి రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి డా. వేముల వెంకటేశ్వర్లు, యూత్ అధ్యక్షులు పేరాల నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

తమ్ముడి మృతి తట్టుకోలేక ఆగిన అక్క గుండె

- **నెల్లుటలో అలుముకున్న విషాదం**

నవతెలంగాణ-లింగాలఘణపురం



తమ్ముడి చావుకు వచ్చి అక్క గుండెపోటుకు గురైమృతి చెందిన సంఘటన బుధవారం మండలంలోని నెల్లుట్లలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గాడిపెల్లి శంకర్ అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలిసిన అదే గ్రామంలో నివాసం ఉంటున్న అక్క కుడికాల రుక్మంబాయి (58) తమ్ముడి మృత దేహం వద్దకు వచ్చి చూసి హఠాత్తుగా కుప్పకూలి పడిపోవడంతో హుటాహుటిన ఆమెను ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందారు. అక్కా, తమ్ముడి మరణంతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. మృతునికి భార్య పిల్లలు, మృతురాలికి ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు.

నవరాత్రి ఉత్సవాల్లో ఝాన్సీరెడ్డి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని గిరిని తండా లక్ష్మక్క పెళ్లి కొడకండ్ల మండల కేంద్రంలోని వినాయక నవరాత్రి ఉత్సవ వేడుకల ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని వినాయకునికి బుధవారం పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేష్, మైనారిటీ జిల్లా నాయకులు అబ్దుల్లా కొడకండ్ల పట్టణ అధ్యక్షుడు రవీందర్, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ వెంకన్నతోపాటు గ్రామ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు

- **ఎన్‌పీడీసీఎల్ డీఈ లక్ష్మీనారాయణ రెడ్డి**

నవతెలంగాణ-లింగాలఘణపురం



విద్యుత్ వినియోగంలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని విద్యుత్ శాఖ జనగామ డిఈ లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు . బుధవారం మండల కేంద్రంతో పాటు నెల్లుట్ల విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో రైతుపొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు నెల్లుట్ల గ్రామంలో వెంకటయ్య వ్యవసాయ క్షేత్రంలో మండల కేంద్రంలో వ్యవసాయ క్షేత్రంలో రైతు పొలం బాటను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ వ్యవసాయ మోటారకు కెపాసిటర్లు బిగించుకోవాలని సూచించారు అదేవిధంగా స్టార్టర్ల వద్ద ఉన్న ఆటోమేటిక్ స్టార్ట్ లను తొలగించాలని కోరారు విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి గృహజ్యోతిని పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు రైతులు వడిచెర్లను సెక్షన్‌గా ఏర్పాటు చేయాలని, ఏడిఈని ఏడి ఆఫీసును జనగామకు మార్చాలని, ఇండ్లపై ఉన్నటువంటి మెయిన్ లైన్ ను మార్చాలని, లూజులైన్లు సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడిఈ అనిల్ కుమార్, ఏఈ శంకరయ్య, సబ్‌ఇంజనీర్ ఝాన్సీ, లైన్‌మెన్‌లు నరసయ్య బ్రహ్మం, ఏఎల్‌ఎంలు విజయ్ కుమార్, రాము, కట్టర్ చంద్రమౌళి , రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఏకీకృత పెన్షన్ విధానంతో ఆర్థిక భద్రత లేదు

నవతెలంగాణ-లింగాలఘణపురం

ఏకీకత పెన్షన్ విధానంతో ఆర్థిక భద్రత లేదని కేజీబీవీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు లక్ష్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం టిపిటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని నెల్లుట్ల, కుందారం, చిటూరు, వనపర్తి, లింగాల ఘనపూర్ , కేజీబివి లింగాల ఘనపురం పాఠశాలలు సందర్శించి టిపీటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి, ఉపాధ్యాయుల సమస్యలు సేకరించారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు లక్ష్మయ్య మీడియాతో మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులు సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వై. వజ్రయ్య, జిల్లా కౌన్సిలర్ కే. మధు, లింగాల ఘన్ పురం మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యం.ప్రభాకర్, కే. రాజయ్య, కార్యదర్శులు భాస్కర్, పరశురాములు, రాములు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-లింగాలఘణపురం



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రవితేజ అన్నారు. బుధవారం మండలంలోని నవాబుపేట లో డీఎంహెచ్‌ఓ ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య శిబిరం నిర్వహించి రక్త నమూనాలు సేకరించారు. ఈకార్యక్రమంలో ఆయుష్ డాక్టర్ సుష్మిత ,సూపర్ వైజర్ లు ఆశవర్కు తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాల కంటే అన్నదానం గొప్పది

నవతెలంగాణ-బచ్చన్నపేట

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని ఎస్ఐ కంకల సతీష్‌కుమార్ అన్నారు. మండలంలోని వీఎస్ఆర్‌నగర్‌లో వంగ సుదర్శన్ రెడ్డి యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో విజయ్ స్వర్ణలత దంపతులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ఎస్సై హాజరై అన్నదాన కార్యక్రమం ప్రారంభించి అన్నదాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోనేటి స్వామి, కళ్యాణం ధనుంజయ్ కుమార్, కోనేటి నరేష్ , జిట్టా శ్రీకాంత్, జవాన్ పరమేష్, శ్రీరాముల హరి, రెడ్డబోయిన నరసింహులు, ఆలేటి భాను, జంగా సాయికుమార్, మహేష్‌లు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారుల సంఘం మండల అధ్యక్షునిగా మల్లారెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

పాల ఉత్పత్తిదారుల సంఘం మండల అధ్యక్షునిగా మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన బోరెడ్డి మల్లారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తన నియానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మల్లారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

సంక్షిప్త వార్తలు...

పాఠశాలను డీఈఓ ఆకస్మిక పర్యవేక్షణ

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్(బాలుర) పాఠశాలను బుధవారం డీఈఓ వి రాజేశ్వర్ ఆకస్మికంగా పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా సమావేశం నిర్వహించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పదవ తరగతి విద్యార్థులకు యాక్షన్ ప్లాన్ ఏం చేశారని, సబ్జెక్టుల ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈసారి పదవ తరగతి రిజల్ట్ 100శాతం ఉండాలని, చదువులో వెనుకబడిన పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంచి, సకాలంలో సిలబస్ పూర్తిచేసి, విద్యార్థులకు సంబంధించిన విషయాలను ప్రతి ఉపాధ్యాయుడు డైరీలో ఎప్పటికప్పుడు రాయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంఈఓ పూల్ చంద్, ప్రధానోపాధ్యాయులు దేవేంద్ర చారి, ఉపాధ్యాయులు ఎస్. సరోజ, ఎం. ధనుంజయ్, ఇ. లక్ష్మీనారాయణ, ఎం.వి రామేశ్వరరావు, శ్రీనివాస్, జి. దస్తగిరి, బి. రవీందర్, బి. సుధాకర్, కె. శ్రీనివాస్, బి. లక్ష్మయ్య, పి. అరుణ, శోభ తదితరులు పాల్గొన్నారు.

అటవీ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి

గూడూరు ఎఫ్‌డీఓ చంద్రశేఖర్

నవతెలంగాణ-గూడూరు

విధి నిర్వహణలో పర్యావరణాన్ని కాపాడటంలో ప్రకృతి సమతుల్యతను రక్షించడంలో అటవీ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని ఎఫ్‌డీఓ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం గూడూరు మండల కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయంలో అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని విధి నిర్వహణలో అమరులైన అటవీశాఖ ఉద్యోగులను స్మరించుకుంటూ వారికి నివాళులర్పించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ అడవులను సంరక్షించడం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా గుర్తించాలని అన్నారు. మొక్కలు పెంచే అలవాటును నిత్య కృత్యంగా మార్చుకోవాలన్నారు. అనంతరం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడూరు అటవీశాఖ రేంజర్ బానోత్ సురేష్, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

జన వికాస సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని పోలేపల్లి గ్రామంలో బుధవారం మెడికేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు ఉచిత మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. కోఆర్డినేటర్ యశస్విని పాల్గొని మాట్లాడారు. అనాథ పిల్లలు, వృద్ధులు, మొక్కల పెంపకం, పెరటి తోట పెంపకాలు, లీడర్ల నాయకత్వ లక్షణాల కార్యక్రమాలు, తదితరవి బాగున్నాయని సంస్థ అధినేత బాల థెరిస్సా జింగ్రాస్‌ని కొనియాడారు. సీజనల్ వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. వైద్య శిబిరంలో 170 మందికి పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెడికేర్ హాస్పిటల్ డాక్టర్ కోట నరేష్ మేనేజ్మెంట్ రాజేష్, కిరణ్, సందీప్, అఖిల, అజయ్ ఆప్టికల్స్, గ్రామ సెక్రెటరీ జగదీశ్వర్, పులి రాజు కుమార్, సంధ్య, గండి అండమ్మ, పులి శోభ రాజు, సెంటర్ మేనేజర్ కందునూరి సుకన్య, మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ గుగ్గిళ్ళ స్వర్ణలత, స్వరూప రాణి పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ ఎస్ నాగవాణి

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రతి విద్యార్థి ఉన్నతస్థాయికి ఎదగాలని సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్ నాగమణి అన్నారు. మండలంలోని మునిగలవీడు జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో తొర్రూర్ ల్యాండ్స్ సేవ ధరణి అధ్యక్షురాలు మాధవ పెద్ది వాని ఆధ్వర్యంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు రామ్మోహన్ రెడ్డి అధ్యక్షతన విద్యార్థులకు నాగవాణి మురళీకృష్ణ కుమారుడు అప్పల శెట్టి పుట్టిన రోజు సందర్భంగా నిమ్స్ పుస్తకాలు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగవాణి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి భవిష్యత్‌లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సేవా తరణి సెక్రటరీ రాధిక సభ్యులు శ్రీదేవి, సబిత, ఉపాధ్యాయులు సత్యానారాయణ, రామస్వామి, సలీం, భవాని, సుదర్శన్, మురళీకష్ణ, వెంకటేశ్వర్లు, యాకయ్య, రంజిత్, నాగరాణి, అమర్, తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

మండల వ్యవసాయాధికారి స్వామి

నవతెలంగాణ-పెద్దవంగర

మిరప సాగులో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి గుగులోత్ స్వామినాయక్ అన్నారు. పోచంపల్లి గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న మిరప పంటలను బుధవారం పరిశీలించారు. వర్షాలకు మిరప పంటల సూక్ష్మ పోషకాలు దెబ్బతిన్నాయని అన్నారు. పంటలను రక్షించుకోవడం లో మండల రైతాంగం మెళకువలు పాటించాలన్నారు. ప్రధానంగా వర్షాకాలంలో పంట భూముల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎండు తెగుళ్ళు నివారణ కోసం కాపర్ ఆక్సీ క్లోరైడ్ పిచికారి చేయాలని, పంటల సూక్ష్మ పోషకాల కోసం 19:19, 19 నుంచి 70 గ్రాములు ఒక పంపు కు కలిపి పిచికారి చేయాలని సూచించారు. మండలంలో రైతు కుటుంబ సభ్యుల నిర్ధారణ సర్వే కొనసాగుతుందని చెప్పారు. ఆయన వెంట ఏఈవో యశస్విని, రైతులు పుణ్య నాయక్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాద్ మండలంలోని బ్రాహ్మణపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు తెలుగు సమితి అఫ్ నేబ్రాస్కా, స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ సమితి ఆధ్వర్యంలో బుధవారం 115మంది విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి పూల్ చంద్ టై, బెల్టులు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు ధారవత్ భద్రు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈదులపూసపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పూజారి వీరయ్యతో కలిసి ఆయన మాట్లాడారు. స్ఫూర్తి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని అన్నారు. దాతలను ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ముందుకు రావాలని కోరారు. స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు మేకల కృష్ణయ్య, ఉపాధ్యాయులు పి మౌనిక, మాడిశెట్టి సూర్య ప్రకాష్, జి పవన్‌రాజ్, వి శ్రీదేవి, బి కృష్ణమూర్తి, బొడ్డుపల్లి శంకర్, రాచకొండ ఉపేందర్, శంకర్, సుందర్ శివ, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సహకారంతో బ్రిడ్జి రోడ్డు నిర్మాణం

నవతెలంగాణ- చిన్న గూడూరు

పది రోజుల క్రితం భారీ వర్షాలతో ఆకేరు నది ఉప్పొంగడంతో చిన్న గూడూరు నుండి వెళ్లే రోడ్డు మార్గం ధ్వంసమైంది. దీంతో ప్రయాణికులు, వాహనదారుల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రునాయక్ ఆకేరువాగును పరిశీలించి తక్షణమే రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వానికి నివేదిక అందించడంతో తాత్కాలిక రోడ్డు నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. టెండర్ ప్రక్రియ పూర్తి కానప్పటికీ కాంగ్రెస్ పార్టీ మరిపెడ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి పనులను ముమ్మరంగా చేయిస్తున్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రావుల రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ చొరవతో రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మండల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సుస్థిరత ప్రభుత్వ సాధ్యమని అన్నారు. మండల ప్రధాన కార్యదర్శి రాజు, మేఘ్యు, యాకన్న, గంగరబోయిన శ్రీను, శ్రావణ్, జగన్, శ్రీ పాల్ తదితరులు పాల్గొన్నారు.

ముండ్ల పొదల తొలగింపు

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి చెరువు కట్టపై ఉన్న ముండ్ల పొదలను బుధవారం మాజీ వైస్ ఎంపీపీ జల్ల వెంకటేష్, మాజీ సర్పంచ్ పెరుమాండ్ల మల్లేశం ఆధ్వర్యంలో తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ ఆదేశాలతో ముళ్ళపొదలు తొలగించామని తెలిపారు. దీంతో గ్రామ ప్రజలు ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, సతీష్, అక్బర్, మధు పాల్గొన్నారు.

వరద బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ

నవతెలంగాణ-బయ్యారం

అకాల వర్షానికి మండలంలోని ఇర్సులాపురం గ్రామంలో ఇండ్లు కూలిన పెసర వజ్రమ్మ, కేశ గుట్టయ్యలకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ తరపున బుధవారం నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గౌని ఐలన్న, మాజీ ఉపసర్పంచ్ కత్తి రమేష్, మాజీ వార్డు సభ్యులు యాకూబ్ పాషా, గ్రామ కమిటీ సభ్యులు గండెల పూణేష్, కేశ వీరన్న బావుసింగ్, నాగేశ్వరరావు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



మానుకోట నాయకులకు మహర్దశ

- ఆ నలుగురికి పదవులు
- ఎమ్మెల్యే మురళినాయక్‌కు మొండి చేయి
- కార్యకర్తల్లో తీవ్ర సంతృప్తి





నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మహర్దశ పట్టుకుంది. బీఆర్ఎస్ కాంగ్రెస్‌కు చెందిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు సైతం అసెంబ్లీ కమిటీల్లో చోటు లభించడంతో ఆ నాయకుల అనుచరుల్లో ఆనందోత్సాహం వ్యక్తమవు తోంది. కానీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన మ హబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్‌కు అధిష్టానం మొండి చేయి చూపింది. ఈ పరిణామం కాంగ్రెస్ కార్యకర్తలను తీవ్ర అసంతృప్తికి గురి చేసింది. అసెంబ్లీ స్థాయిలో తెలంగాణ ఎస్టిమేట్ కమిటీ సభ్యులుగా జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు, పాలకుర్తి ఎమ్మెల్యే మామి డాల యశస్వినిరెడ్డి సభ్యులుగా ఎన్నికయ్యారు. పబ్లిక్ అకౌం ట్స్ కమిటీ సభ్యులుగా ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్‌కు అవకాశం దక్కింది. కాగా, ఒక్కో కమిటీలో 12 మంది సభ్యులు ఉంటారు. ఆ రెండు కమిటీలకు వేరువేరుగా చైర్మెన్లు ఉంటారు.

మానుకోట కాంగ్రెస్‌లో అసంతృప్తి సెగలు

మహబూబాబాద్ జిల్లా నుంచి దాదాపు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలందరికీ రాష్ట్ర స్థాయిలో పదవులు దక్కినా జిల్లా కేంద్రం ఎమ్మెల్యేకు ప్రాతినిధ్యం లభించకపోవడంతో పార్టీ శ్రేణులు తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు. పదేండ్లపాటు బీఆర్ఎస్ పాలనలో చితికిపోయి అనేక అవస్థలు పడి కాంగ్రెస్ పార్టీని గెలుచుకున్నప్పటికీ తమకు ఎలాంటి ప్రాధాన్యత లేకుండా పోయిందని కార్యకర్తలు, నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు తమ మాట వినడం లేదని, ప్రభుత్వ కార్యాలయంలో తమ పనులు కావడం లేదని నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ మహబూబాబాద్ నియోజకవర్గంలో ఇంకా బీఆర్ఎస్ పెత్తనమే కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా, నియోజకవర్గంలోని మార్కెట్, దేవాలయ, ఇతర నామినేటెడ్ పదవులు ఇంకా భర్తీ కాలేదు. ఆయా పదవులపై ఆశ పెట్టుకుని నాయకులకు రోజురోజుకు పోటీ పెరుగుతుండటంతో తమకు అవకాశం దక్కుతుందో లేదోనని నాయకులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఇదే సమయంలో నాలుగు దశాబ్దాలుగా మానుకోట కాంగ్రెస్ పార్టీ రాజకీయాల్లో ఉన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే కుటుంబానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కార్యకర్తలు విజ్ఞప్తి చేస్తున్నారు.

వరద బాధితులను ఆదుకోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

- జిల్లా వరద భాధితులకు రూ.50వేలు అందజేత
- సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్



నవతెలంగాణ-గార్ల

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంపునకు గురైన వరద భాధిత కుటుంబాలకు సహాయక చర్యలు చేపట్టడంలో, ఆర్థిక సహాయం చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆకుల రాజు అధ్యక్షతన బుధవారం జరిగిన సీఐటీయూ జిల్లా సమీక్ష సమావేశంలో పాలడుగు భాస్కర్ పాల్గొని మాట్లాడారు. పది రోజుల పాటు వరదలతో తెలుగు రాష్ట్రాలలో ముంపు ప్రాంతాలకు చెందిన ఇండ్లు, ఆస్తులు,కొంత మంది ప్రాణాలు సైతం కోల్పోయి ప్రజలు ఆర్తనాదాలు చేస్తున్నా కేంద్రం పట్టించుకోలేదని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు సైతం పట్టించుకోలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో వరదలకు రూ. 5వేల కోట్ల నష్టం వాటిల్లిందని, వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించి నధులు కేంద్రం సహాయంగా అందించాలని డిమాండ్ చేశారు. వరదల ముంపు ప్రాంతాలలో పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులకు స్పెషల్ గ్రాంట్ కింద అదనపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వయనాడ్ బాధితులకు రూ. 50వేలు, త్రిపురలో రూ. 50వేలు సీఐటీయూ ఆధ్వర్యంలో అందజేశామని తెలిపారు. ఇప్పుడు తెలుగు రాష్ట్రాలలో వరద బాధితులకు సీఐటీయూ అండగా ఉంటుందని, అయా రాష్ట్రాలలో సీఐటీయూ కమిటీలు వరద బాధితులకు అండగా ఉండేందుకు కృషి చేస్తుందని అన్నారు. జిల్లాలో ముంపునకు గురైన భాధితులకు సహాయంగా సీఐటీయూ రాష్ట్ర కమిటీ నుండి జిల్లా కమిటీకి రూ.50వేలు అందించారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు సాధుల శ్రీనివాస్, సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు, రాష్ట్ర కార్యదర్శులు ఎస్ రమా, కాసు మాధవి, జిల్లా అధ్యక్షులు కుంట ఉపేందర్, జిల్లా కమిటీ సభ్యులు కందునూరి శ్రీనివాస్, సమ్మెట రాజమౌళి, కుమ్మరి కుంట్ల నాగన్న, దుండి వీరన్న, పి మల్లయ్య శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



వరద తెచ్చిన విద్యుత్ నష్టం రూ.కోటి

నవతెలంగాణ -మరిపెడ

గత నెల 31, ఈనెల 1,2వ తేదీన కురిసిన భారీ వర్షాలకు మండలంలోని ఆకేర్, మున్నేరు వాగులు ఉప్పొంగిపోయాయి. దీంతో ఎగువ నుండి వచ్చిన వరద తీవ్రతకు విద్యుత్ రంగం అత లాకుతలమైంది. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్తు లైన్లు తెగిపోయాయి. ఉల్లెపల్లి, బీచురాజుపల్లి, పురుషోత్తమాయగూడెం, సీతారాంతండాల్లో విద్యుత్ తీగలు మట్టిలో కమ్ముకుపోయయి. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు పనికి రాకుండా పోయాయి. తండ ధర్మారం, బాల్ని ధర్మారం, ఎడ్జెర్ల, గుర్రప్ప తండ, లచ్చుతండా, జరు పులతండా, తానంచర్ల, రంగాపురం, తాళ్లపుకల్, రాంపురం, చిల్లం చర్ల తదితర గ్రామాల్లో విద్యుత్‌కు తీవ్ర నష్టం జరిగింది. మం డలంలో సుమారు రూ.కోటి నష్టం వాటిల్లినట్లు విద్యుత్ అధికా రులు, నిపుణులు అంచనా వేస్తున్నారు. తొర్రూర్ డివిజన్ పరిధిలో మొత్తం 33కేవీ 38స్తంబాలు, 11కేవీ 400స్తంభాలు విరిగి పోయాయని, 107 ట్రాన్స్‌ఫార్మర్స్ వరదల్లో మునిగి పోయినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. మొత్తంగా మండల వ్యాప్తంగా సుమారు రూ.కోటి నష్టం వాటిల్లినట్టు అంచనా వేశారు.

17న వరకు విద్యుత్ పునరుద్ధరిస్తాం



వరద తీవ్రతకు దెబ్బతిన్న విద్యుత్ స్తంభాల పునర్నిర్మాణ పనులు అత్యంత వేగవంతంగా జరుగుతున్నాయి. జరిగిన నష్టంతో ఎన్పీడీసీ ఎల్‌కు తీవ్ర నష్టం జరిగింది. ఆకేరు, మున్నేరు పరివాహక ప్రాంత రైతులకు తీవ్ర నష్టం మిగిల్చింది. అత్యంత వేగవంతంగా పునరుద్ధరణ నిర్మాణ పనులను చేపడుతున్నాం. ఉల్లెపల్లి, బీచ్‌రాజుపల్లి, భూక్యతండ, సీతారాంతండా, పురుషోత్తమాయగూడెంలో భారీస్థాయి స్తంభాలు విరిపో యాయి. పునర్నిర్మాణ పనుల కోసం 6టీములను ఏర్పాటు చేశాం. విద్యుత్ పునర్నిర్మాణం పనులు జరుగుతున్నాయి. ఈనెల 17 వరకు పనులు పూర్తి చేసి రైతులకు విద్యుత్ సరఫరా చేస్తాం.

-తొర్రూర్ డివిజనల్ డీఈ జి మధుసూదన్

పేదల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

పేదల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. బుధవారం తొర్రురు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నియోజకవర్గ పరిధిలో రాయపర్తి, పెద్దవంగర, తొర్రూరు మండలాలకు చెందిన 54మంది లబ్దిదారులకు మంజూరైన రూ. 17లక్షల21వేల విలువైన చెక్కులు అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు.

అన్నదానం మహాదానం

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా



అన్నదాన కార్యక్రమంను కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి అనుమాండ్ల ఝాన్సీరెడ్డితో కలిసి బుధవారం ప్రారంభించారు. అనంతరం గణనాథుని సన్నిధిలో పూజలు చేశారు. మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ వారిని అభినందించారు.

ఆధ్యాత్మికత పెంపొందించుకోవాలి

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. జేబీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని 8వ వార్డులో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో బుధవారం ఎమ్మెల్యే పాల్గొన్నారు. స్థానిక కౌన్సిలర్ నర్యాటి గజానంద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి అందరూ పాటుపడాలని కోరారు.

ఆయా కార్యక్రమాల్లో ఆమె వెంట మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కౌన్సిలర్ పేర్ల యమునా జంపన్న, నాయకులు గంజి ప్రసాద్ రెడ్డి, కందాడి అచ్చిరెడ్డి, ధరావత్ సోమన్న, దొంగరి శంకర్, బిజ్జాల అనిల్, వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కందగట్ల సోమ శేఖర్, ప్రధాన కార్యదర్శి పద్మం యాదగిరి, కోశాధికారి బిజ్జల సోమయ్య, రేవూరి నర్సయ్య కూరపాటి సోమయ్య, శ్రీనివాస్, సత్యనారాయణ, మోహన్, కూరపాటి జగన్ శ్రీధర్, సురేష్, తదితరులు ఉన్నారు.

వరద నష్ట పరిశీలనకు కేంద్ర బృందం : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలో వరద ఇలా మూలాంగా జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి కేంద్ర బృందం వచ్చినట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ తెలిపారు.

జిల్లాలో భారీ వర్షాలు, వర దల కారణంగా దెబ్బతిన్న గృహాలు, రోడ్లు, భవనాలు, చెరువులు, కుంటలు,వాగులు, వంతెనలు, పంట, పశు సం పద నష్ట వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి వచ్చిన కేంద్ర బృందం సభ్యులు, కల్నల్ కెపి సింగ్, మహేష్‌కు మార్, శాంతినాథ్ శివప్ప కాగి, ఎస్‌కె కుష్వాహ, టీ. నియల కన్సన్, డాక్టర్ శశివర్దన్, రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్రిన్సి పల్ సెక్రటరీ అరవిందకుమార్, సెక్రెటరీ మైన్స్ అండ్ జి యలజీ సురేంద్రమోహన్ బుధవారం మానుకోట రోడ్లు, భవనాల అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్వాగతం పలికారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆర్అండ్‌బి ఎస్ఈ నాగేంద్రరావు, తొర్రూరు ఆర్డిఓ నరసింహారావు, మరిపెడ తహసీల్దార్ డి.సైదులు, ఇరిగేషన్, ఆర్ అండ్‌బి, పంచాయతీరాజ్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.



దహన సంస్కారాలను అడ్డుకున్న మాజీ ప్రజాప్రతినిధి

ఇరువర్గాలకు నచ్చజెప్పి అంత్యక్రియలు చేసిన ప్రభుత్వ ఉద్యోగులు



నవతెలంగాణ -ఇనుగుర్తి

మండల కేంద్రంలోని దళితులకు దహన సంస్కారాలకు దానంగా స్మశాన వాటిక స్థలం గత 70 సంవత్సరాల క్రితం సర్వేనెంబర్ 512లో 1.27 గుంటల భూమిని దళితులకు స్మశాన వాటిక కోసం ఒద్దిరాజు సోదరులు దానంగా ఇచ్చారు. ఆ స్థలాన్ని మాజీ ప్రజా ప్రతినిధి, ఇనుగుర్తి మాజీ సర్పంచ్ గుజ్జునూరి బొందయ్య ఆయన మనవడు వినోద్ కబ్జా చేసుకుని అక్రమంగా వారిపై పట్టాలు చేసుకున్నాడు. భూమి తమదంటూ ఎవరు కూడా దహన సం స్కారాలు నిర్వహించొద్దని దళితులపై పెత్తనం చెలాయిస్తున్నాడు. ఈక్రమంలో మండల కేంద్రానికి చెందిన గుజ్జునూరి వెంకటయ్య(80) అనారోగ్యంతో మంగళవారం మృతిచెందాడు. ఆయన మృతదేహాన్ని దహన సంస్కారాల నిమిత్తం స్మశాన వాటికకు తీసుకెళ్లగా బొందయ్య, వినోద్ కలిసి అడ్డుకున్నారు. దహన సంస్కారాలు చేయొద్దని గ్రామంలోని హరిజనులతో ఘర్షణకు దిగారు. విషయం తెలుసుకున్న ఇనుగుర్తి ఇన్‌చార్జి తహసీల్దార్ దామోదర్, కేసముద్రం ఎస్ఐ మురళీధర్ రాజ్ రెవెన్యూ బృందంతో సంఘటన స్థలానికి చేరుకొని ఇరు వర్గాల సమస్యలు విని వారి వద్ద ఉన్న ఆధారాలు పరిశీలించారు. పూర్తిస్థాయి విచారణ జరిపాక సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతానికి మరణించిన వ్యక్తి దహన సంస్కారాలను యధావిధిగా స్మశాన వాటిక స్థలంలో చేయాలని నచ్చ జెప్పారు. వెంకటయ్య పార్థివ దేహాన్ని దగ్గర ఉండి బుధవారం వారి అంత్యక్రియలు జరిపించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ 6
వరంగల్-ములుగు
గురువారం సెప్టెంబర్ 12, 2024

ఆర్ఎంపీ, పీఎంపీలపై దాడులు ఆపాలి

నవతెలంగాణ-నర్సంపేట



గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రథమ చికిత్సను అందిస్తూ సేవలందిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలపై వైద్యాధి కారులు దాడులను ఆపాలని యూత్ ఫర్ స్వచ్ఛ్ దుగ్గొండి వ్యవస్థాపకులు శానబోయిన రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఆర్ఎంపీ, పీఎంపీలపై దాడులు చేస్తూ కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. గ్రామాల్లో ఆపదలో ఉన్న వారికి ప్రథమిక చికిత్స అందిస్తూ వారికి సకాలంలో వైద్యం అందించి ప్రాణాలను కాపాడుతున్నారన్నారు. దాడులను నిలిపివేసి వారికి శిక్షణ ఇచ్చి గుర్తించి ప్రభుత్వం సేవలను కొనసాగించుకొనేలా చర్యలు చేపట్టాలని కోరారు.

మిత్రుడి కుటుంబానికి రూ.10వేలు అందజేత

నవతెలంగాణ-చెన్నారావుపేట



మిత్రుడి కుటుంబానికి తోటి మిత్రులు రూ.10వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. మండల కేంద్రానికి చెందిన ఉప్పుల సుగుణ ఇటీవల అనారోగ్యంతో ఎటెతి చెందగా మతురాలి చిన్న కుమారుడు ఉప్పుల వీరస్వామితో 1995-96లో పదో తరగతి చదివిన తోటి మిత్రులు బుధవారం బాధత కుటుంబానికి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో బొంత రవిందర్, కుండె కుమారస్వామి, వరంగంటి సంతోష్ కుమార్, దొంతి సంతోష్ కుమార్, కేశబోయిన నర్సింహారాములు, నన్నెబోయిన కుమారస్వామి, కోరె రమేష్, బొజ్జ విజయ్, పిట్టల కుమారస్వామి, కొమురవెల్లి సంతోష్ కుమార్, ననుమాస కర్ణాకర్, రవి, సంపత్ పాల్గొన్నారు.

బాధిక కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-రాయపర్తి



మండలంలోని బురహన్‌పల్లి గ్రామానికి చెందిన సాట్ల చంద్రయ్య ఇటీవల అకాల మరణం చెందగా బుధవారం మృతుడి దశదిన కర్మలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు హామ్య నాయక్, స్థానిక నాయకులు కప్పల సుదర్శన్, ఖమ్మం సోమయ్య, పిట్టల యాకయ్య వీరన్న, కప్పల కుమారస్వామి, బలగాని వెంకటేష్, దాసరి రాజు, పూస మహేందర్, గ్రామ పార్టీ యూత్ అధ్యక్షుడు కప్పల అనిల్ పాల్గొన్నారు.

జువినైల్‌లో వైద్య శిబిరం

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ ఆటో నగర్‌లోని అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ (పీపీ యూనిట్) వారి ఆధ్వర్యంలో జువె నైల్ వెల్ఫేర్ కరెక్షన్ సర్వీస్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ స్ట్రీట్ చిల్డ్రన్స్‌లో వైద్య శిబిరం నిర్వహించి వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంజీఎం హాస్పిటల్ యూఎఫ్‌డబ్ల్యూసి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం. యశస్విని విద్యార్థులందరికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ యశస్విని మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వేడి ఆహారం, గుడ్లు, పాలు, బ్రెడ్ తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని సూచించారు.ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ శ్రీదేవి, ఎంజిఎం హెచ్.వీ నర్సమ్మ, రామ రాజేష్ ఖన్నా, ఆశా వర్కర్ నాగమణి పాల్గొన్నారు.

పోచమ్మ గుడి ఆవరణంలో అన్నదానం

నవతెలంగాణ-నర్సంపేట



పదో వార్డులోని పోచమ్మ ఆలయంలో విఘ్నేశ్వరుని మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ ఆధ్వర్యంలో మహా అన్నదాతలు నాగిశెట్టి ప్రణీత ప్రవీణ్, ఎదర బోయిన మౌనిక నవీన్, తాళ్లపెల్లి కళ్యాణి సతీష్, పస్తంకోమల కష్ణ ,అదర్సండే రమాదేవి రాజు, మిడిదొడ్డి రాధ బిక్షపతి,అమిరిశెట్టి రాజేష్ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 10వ వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ మాట్లాడుతూ పదేండ్లగా భక్తి శ్రద్దలతో ఘనంగా అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, డాక్టర్ పీ.గోపాల్, డాక్టర్ రవికష్ణ, మాజీ వార్డు కౌన్సిలర్ మండల శ్రీనివాస్, విద్యావేత్తలు, ప్రముఖులు, వార్డు ప్రజలు పోచమ్మ యూత్, మహిళలు, పిల్లలు గణేష్ పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైతన్య యాత్ర

నవతెలంగాణ-చెన్నారావుపేట

ఈ నెల 16న నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైతన్య యాత్రను విజయవంతం చేయాలని, ఫోరం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగానీ రాజీరు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి రూ.25వేల పెన్షన్, 250గజాల ఇంటి స్థలాన్ని కేటాయించి ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు ఉప్పునూతల లింగమూర్తి, రాజు, ముత్యాలు లక్ష్మారెడ్డి సునీల్ పాల్గొన్నారు

ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం

నవతెలంగాణ-కాశిబుగ్గ



కాశిబుగ్గలోని కాకతీయుల కాలం నాటి శ్రీరంగనాథస్వామి దేవాలయ అభివృద్ధికి బుధ వారం కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన గడ్డం సదానందం రూ.లక్ష రూపాయలను విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు సదానందంకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు సుల్తానా సమ్మక్క, అర్చకులు ఆరుట్ల కష్ణమాచార్యులు, కూరపాటి రోజా, గడ్డం భాస్కర్, రాజనారాయణ పాల్గొన్నారు.

పట్టుబడిన పీడీఎస్ బియ్యం వేలం

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లాలోని పౌరసరఫర అధికారులు తనిఖీ చేయడం వల్ల కొన్ని అవకతవకలు ఏర్ప డడంతో సదరు అధికారులు స్వాధీనం పరుచుకున్న పిడీఎస్ బియ్యం సెప్టెంబర్ 18న వేలం పాట నిర్వహిస్తున్నామని పౌరసరఫరాల శాఖ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బహిరంగ వేళంలో ఆసక్తి కలిగిన వారు పాల్గొనవచ్చునని తెలిపారు. బహిరంగ వేలంలో నిర్ణయించిన ప్రకార.. సరుకు విలువలో 10శాతం ధారావత్ కట్టుటకు డిఎస్ ఓ వరంగల్ పేరు మీద డిడితో సహా సిద్ధపడి హాజరు కావలెనని పేర్కొన్నారు. బహిరంగ వేళలో పాల్గొనే వారు తమ ఆధార్ కార్డు, పాన్‌కార్డు పత్రాలను డిడితో అందజేయాలన్నారు. వేలం ముగిసిన అనంతరం సమర్పించిన డీడీలు రసీదు తీసుకొని తిరిగి ఇవ్వబడునని బహిరంగ వేళంలో ఎక్కువ పాట పాడే అర్హత పొందిన వారికి సరుకును స్వాధీనప రచుట జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు కు లోబడి ఉండునని, జిల్లా కలెక్టర్ అనుమతి ఇచ్చిన 48 గంటల లోపు పాటకు సంబంధించిన మొత్తం పైకం చెల్లించి సరుకున స్వాధీనపర్చుకొనవలెనని తెలిపారు.

నేడు స్పాట్ కౌన్సెలింగ్

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ రీజియన్‌లోని వరంగల్, హనుమకొండ, ములుగు, భూపాలపల్లిలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో ఐదో తరగతి నుంచి 9వ తరగతి వరకు మిగిలి ఉన్న ఖాళీల భర్తీకి స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు వరంగల్ సాంఘిక సంక్షేమ గురుకులాల సమన్వయాధికారిణి పి. అపర్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12న మడికొండ కాలేజీలో స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆమె పేర్కొన్నారు.

పేదలు కరెంటు మీటర్లను సద్వినియోగం చేసుకోవాలి

సబ్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్

నవతెలంగాణ-తాడ్వాయి



ఇల్లు లేని వారు, కొత్తగా ఇల్లు నిర్మించుకొని విద్యుత్తు మీటరు బిగించుకునే వారికి ప్రభుత్వం తీపి కబురు అందించిందని, పేదవారు సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు మీటర్లేని బిపిఎల్ (బిలో పావర్టీ లైన్) వారు రూ.938 తక్కువ ధరకు మీటర్ అందించే ప్రోగ్రాం నిర్వహిస్తున్నారని, ఈ ఆకాశాన్ని మీటర్లు లేని వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈనెల 15 వరకు విద్యుత్ శాఖ సిబ్బంది గ్రామాల్లో తిరిగి మీటర్ లేని పేదవారిని గుర్తిస్తారని అన్నారు. సాధారణంగా మీటర్ కోసం మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలి కానీ, ప్రస్తుతం సిబ్బందికి డబ్బులు ఇస్తే నేరుగా రసీదు తీసుకునే వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. తక్కువ ధరకు మీటరు పొంది నెక్స్ వచ్చే ప్రజా పాలనలో గహ జ్యోతి ద్వారా విద్యుత్ సబ్సిడీ పొందవచ్చును అని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఇంటి పన్ను, ఆధార్ కార్డు ఒక పాస్ ఫోటో సైజ్ ఫోటో రేషన్ కార్డు అప్లికేషన్ ఫామ్ నింపి ఇవ్వాలన్నారు. లేకుంటే విద్యుత్ చౌర్యం, చట్టం రిత్య నేరం అని పేర్కొన్నారు.

వలస ఆదివాసులకు కులం సర్టిఫికెట్ ఇవ్వాలి

పోడుభూములకు పట్టాలు అందించాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జాగటి చిన్నా

నవతెలంగాణ-మంగపేట



ఎన్నో ఏళ్ల క్రితం మండలానికి వచ్చి స్థిరపడిన వలస ఆదివాసులకు కులం సర్టిఫికెట్లను ఇవ్వడంతో పాటు వారి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జాగట్టి చిన్న డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కేశపూర్-బ్రాహ్మణపల్లి ఆ పార్టీ గ్రామ శాఖ మహాసభ ఎలకం దేవయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చిన్నా మాట్లాడుతూ 20ఏండ్లుగా ఇక్కడే నివాసం ఉంటున్న వలస ఆదివాసులను కనీసం మనుషులుగా కూడా గుర్తించడం లేదని, వారి కనీస అవసరలైనా నీరు కరెంట్ గూర్చి పట్టించుకున్న నాథుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. పోడు భూములకు ఇంత వరకు పట్టాలు ఇవ్వలేదని,గత ప్రభుత్వం సర్వే చేసిన వాళ్ల భూములు మాత్రం సర్వే చేయలేదని ఆరోపించారు. పిల్లల్ని పై చదువులకు పంపించాలంటే కులం సర్టిఫికెట్ లేకపోవడం వల్ల మధ్యలోనే చదువు ఆపేసే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తంచేశారు. వలస ఆదివాసీల సమస్యల పరిస్కార పోరుకు అందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చాడు. అనంతరం ఎనిమిది మంది సభ్యులతో కేశపూర్ బ్రాహ్మణపల్లి సీపీఐ(ఎం) నూతన గ్రామ శాఖని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా కుర్సం సంతోష్‌ను ఏకగ్రీవం ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంగం జిల్లా నాయకులు పూనెం నాగేష్, శాఖ సభ్యులు మంగయ్య, దేవయ్య అర్జున్, జోగయ్య, దేవయ్య పాల్గొన్నారు.

సీపీఐ మావోయిస్టు సభ్యురాలు లొంగుబాటు

జనజీవన స్రవంతిలో కలిస్తే భవిష్యత్

ఏఎస్పీ శివమ్ ఉపాధ్యాయ

నవతెలంగాణ-ఏటూరునాగారం (ఐటీడీఏ)



మావోయిస్టు పార్టీ సభ్యులు, నాయకులు జనజీవన స్రవంతిలో కలిసినట్లయితే వారి భవిష్యత్తు బాగుంటుందని ఏఎస్పీ శివమ్‌ఉపాధ్యాయ అన్నారు.. బుధవారం రాత్రి ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఏఎస్పీ కార్యాలయంలో సీపీఐ మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యు రాలు(ఏసీఎం) పొడియం సోమిడి అలియాస్ (రోని) ఏఎస్పీ ఎదుట లొంగిపోయింది. ఈ మేరకు ఏఎస్పి విలేకరుల ముందు వివరాలు వెల్లడించారు. పొడియం సోమిడి ఏసీఎం కమిటీ సభ్యురాలుగా మావోయిస్టు పార్టీలో పనిచేస్తోంది. కుర్సం సమ్మయ్య అలియాస్ సమ్మన్న ఆర్‌పీసీ కమాండర్ ప్రోద్బలంతో ఆమె పార్టీలో 2019లో మిలీషియా సభ్యురాలిగా చేరింది. ఆరేండ్లుగా ఆమె పనిచేస్తూ పలు విద్యాంసాలకు పాల్పడిందన్నారు. 2023 జూన్‌లో ఏసీఎం సభ్యురాలుగా ఆమెకు హోదా కల్పించారు. ఆమెపై నాలుగు లక్షల రివార్డు ఉందని పేర్కొన్నారు. చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని కర్రెగుట్టలో జరిగిన ఎదురుకాల్పుల సంఘటనలో ఆమె తప్పించుకుందని వివరించారు. ఛత్తీస్‌గఢ్ జగురుగొండ పరిధిలో జరిగిన సంఘటనలో ముగ్గురు సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుళ్ల కాల్పుల ఘనటలో కీలకపాత్ర పోషించిందన్నారు. సోమిడి మావోయిస్టు పార్టీ భావజాలం పట్ల విరక్తి చెందిందని, సిద్ధాంతాలను మరిచి ప్రవర్తిస్తున్నారని పార్టీ వీడిందన్నారు. మావోయిస్టు పార్టీకి నాయకులు, సభ్యులు లొంగిపోయి ప్రభుత్వం కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పెండింగ్ డీఏలను విడుదల చేయాలి

టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి బొగేశ్వర్

నవతెలంగాణ-వరంగల్



పెండింగ్ డీఏలను విడుదల చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి బొగేశ్వర్ అన్నారు. ఖిలా వరంగల్ ప్రభుత్వ ఆరేళ్లి బుచ్చయ్య ఉన్నత పాఠశాలలో బుధవారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ మాట్లాడుతూ పిఆర్సీని వెంటనే ప్రకటించాలని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి ప్రాథమిక పాఠశాలకు, తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలి. అన్ని ప్రాథమిక పాఠశాలలకు పిఎస్హెచ్‌ఎం పోస్టు లను మంజూరు చేసి, డీఈడీతో పాటు బీఈడీ అర్హత కలిగిన ఎస్జీటీ ఉపాధ్యా యులకు కూడా పదోన్నతులు కల్పించాలని కోరారు. ఆర్థిక శాఖ వద్ద పెండింగ్లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానం రద్దు చేసి వెంటనే ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి మనోజ్,జిల్లా ఉపాధ్యక్షుడు జె.స్వామి, పూర్వ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉత్కూరి అశోక్, మానుపాటి వెంకట్, ఖిలావరంగల్ మండల అధ్యక్షులు బెల్లంకొండ పూర్ణచందర్ పాల్గొన్నారు.



కొత్తవారు కనబడితే సమాచారం అందించాలి

తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి

కొండపర్తి, జలగలంచ గుత్తి కోయగూడాల్లో కార్డన్ సెర్చ్

నవతెలంగాణ-తాడ్వాయి

కొత్తవారు కనపడితే పోలీసులకు సమాచారం అందించాలని, తాడ్వాయి ఎస్సై ననిగంటి శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. బుధవారం కాటాపూర్ క్రాస్ వద్ద వాహనాలను ఉమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం కొండపర్తి, జలగలంచ గుత్తి కోయగూడాల్లో బుధవారం విస్తతంగా కార్డన్‌సెర్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ అనుమానితులు కనబడిన, గ్రామాలలో కొత్తవారు వచ్చిన వెంటనే సమాచారం అందించాలని, మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మావోయిస్టులు కాలం చెల్లిన నిర్ణయాలతో ప్రజా జీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నారని అన్నారు. సంఘవిద్రోహులకు సహకరిస్తే ఎంతటి వారినైనా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సివిల్, సిఆర్పిఎఫ్ పోలీసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆశ్రమ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిరిపల్లి జీవన్

నవతెలంగాణ-తాడ్వాయి

ఆశ్రమ పాఠశాలల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ములుగు జిల్లా అధ్యక్షులు సిరిపల్లి జీవన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కాల్వపల్లి ఆశ్రమ పాఠశాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా అధ్యక్షులు సిరిపల్లి జీవన్ మాట్లాడుతూ కాల్వపల్లి ఆశ్రమ పాఠశాలలో సమస్యలపై సర్వే నిర్వహించామని, ఆ సర్వేలో అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయని ఆయన చెప్పారు. కాల్వపల్లి ఆశ్రమ పాఠశాలలో కాంపౌండ్ వాల్ లేక, హాస్టల్లోకి విష సర్పాలు, పురుగులు వస్తున్నాయన్నారు. విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు రాలేదని, తరగతి గదిలో మరమత్తులు పూర్తిస్థాయిలో లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు బాత్రూం లేక, సరైన వసతులు లేక పేద మధ్యతరగతి విద్యార్థులు ఇక్కడ విద్యకు దూరమవుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే విద్యార్థుల సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు భరత్, శివ పాల్గొన్నారు.

ఎర్రజెండా నీడలోనే సాయిధ పోరాటం

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు

నవతెలంగాణ-వరంగల్



ఎర్రజెండా నీడలోనే సాయుధ పోరాటం జరిగిందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 76వ వారోత్సవాలు బుధవారం వరంగల్ సమీపంలోని బొల్లికుంట సీపీఐ కాలనీ అంబేద్కర్ నగర్‌లో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ ఖిలా వరంగల్ మండల కార్యదర్శి దండు లక్ష్మణ్ అధ్యక్షత వహించగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆనాడు ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ లేదని, నైజాం మూకలు చెలరేగి ప్రజల్ని చిత్రహింసలకు గురి చేసేవారన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం హిందువులుకు వ్యతిరేకంగా జరిగిందని బీజేపీ మోసపూరిత మాటలు మాట్లాడుతుందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న బందగీ, సోయాబుల్లాగాన్ లాంటి వారు ముస్లింలే కదా అని అన్నారు. అసలు బీజేపీ ఆనవాళ్లు అప్పుడేమైనా ఉన్నాయా అని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో స్మతి వనం ఏర్పాటు చేయాలని పోరాట యోధుల విగ్రహాలు ట్యాంక్ బండ్‌పై ప్రతిష్టించాలని, పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర లిఖించాలని డి మాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేకల రవి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కె బాషమియా, జిల్లా నాయకులు గన్నారపు రమేష్, బుస్సా రవీందర్, దామెర కష్ణ, ఓర్సు రాజు, ఎండీ అక్బర్‌పాషా ల్యాదళ్ల శరత్ పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన

నవతెలంగాణ-గోవిందరావుపేట



హెచ్ఐవీ ఎయిడ్స్ అంటువ్యాధులు కావని, అంటించుకునే వ్యాధులని వైఆర్‌జీ కేర్ సంస్థ లింక్ వర్కర్ కిషన్ అన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో దుంపెల్లి గూడెం జెడ్పీఎస్ఎస్‌లో 8, 9, 10వ తరగతి విద్యార్థులకు హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ హెచ్ఐవీ నాలుగు మార్గాల ద్వారానే వస్తుందని, సురక్షితం కాని లైంగిక సంబంధాల వల్ల,కలుషితమైన ఇంజక్షన్లు, బ్లేడ్ ద్వారా, పరీక్షించని రక్త మార్పిడి ద్వారా, హెచ్ఐవీ తల్లి నుండి పుట్టబోయే బిడ్డకి మాత్రమే వస్తుందని తెలిపారు. ఎయిడ్స్ పట్ల అపోహలు మానుకోవాలని, హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపితే ప్రభుత్వం రూ.5వేల జరిమానా వేస్తుందని తెలిపారు.

కాటాపూర్‌లో మహాన్నదానం

నవతెలంగాణ-తాడ్వాయి



మండలంలోని కాటాపూర్ బస్టాండ్‌లోని(జిసిసి సేల్స్ డిపో) వినాయక మండపం వద్ద బుధవారం ప్రజలు, విగ్రహాల నిర్వాహకులు విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు నాయకులు, ప్రజా సంఘాల నేతలు మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బస్టాండ్ బతుకమ్మ కమిటీ మహిళలు ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాటాపూర్ బస్టాండ్ విఘ్నేశ్వర కమిటీ అధ్యక్షులు చిట్నేని శ్రీనివాస్, అన్నల శరత్, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళా నాయకులు మేడిశెట్టి పుల్లక్క, వల్నాటి పుష్ప, పల్లె తిరుపతమ్మ మేడిశెట్టి లక్ష్మి, గాదె రమాదేవి, మాజీ ఎంపిటిసి మేడిశెట్టి జయమ్మ, బెల్లంకొండ భాగ్య నెల్లుట్ల లలిత, గంగమ్మ, అల్లే శిరీష అబ్బు కష్ణకుమారి, అయ్యగారు ఏర్రోజు సత్యనారాయణ, యూత్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ మండల శాఖ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-గోవిందరావుపేట

పిఆర్‌టియుటిఎస్ మండల శాఖ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించినట్లు ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులు దేవులపల్లి సత్యనారాయణ తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్దేశించి సత్యనారాయణ మాట్లాడుతూ జడ్పీహెచ్ఎస్ దుంపెల్లిగూడెం, పసర, గోవిందరావుపేట కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, చల్వాయి మోడల్ పాఠశాలలో సభ్యత్వ నమోదు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కాసర్ల రమేష్, ప్రధానకార్యదర్శి వేంయాకూబ్‌రెడ్డి, మండల అధ్యక్షులు కణతల నాగేశ్వరావు, ప్రధానకార్యదర్శి పాడియా తులసీరామ్ సీనియర్ కార్యకర్తలు మలోత్ ఈరు, రాజమౌళి, జిల్లా మహిళా అధ్యక్షురాలు అన్నపూర్ణ, ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, శ్రీనివాస్, తిరుపతయ్య, నిజామోద్దీన్ పాల్గొన్నారు.

లింగాపురంలో పోషకాహార వేడుకలు

నవతెలంగాణ-చెన్నారావుపేట

లింగాపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహర వేడుకలు నిర్వహించినట్లు ఐసీడీఎస్ సూపర్ వైజర్ రాధ అన్నారు. ఈ సందర్భంగా రాధ మాట్లాడుతు గర్భిణీలు, బాలింతలు పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని,అన్ని రకాల ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తీసుకోవడం వల్ల రక్తహీనతకు గురికాకుండా ఉంటారని, బాలామతం వల్ల చాలా ఆరోగ్యం ప్రయోజనాలు ఉన్నాయని తల్లులకు వివరించారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిత, ప్రధానోపాధ్యాయులు సురేష్, తెలుగు ఉపాధ్యాయురాలు పద్మ, అంగన్వాడీ టీచర్స్ ఊర్మిళ, హేమలత, ఆశా వర్కర్ అరుణ,వివో అధ్యక్షురాలు ఎలుగోయ శ్రీలత, కార్యదర్శి మూగల సారమ్మ,ఆయాలు శారద, తేజ, గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బీఆర్ఎస్ కార్యకర్త మృతి

-నివాళులు అర్పించిన మాజీ ఎంపీపీ

నవతెలంగాణ-ఖానాపురం

బీఆర్ఎస్ కార్యకర్త, మండల వికలాంగుల సంఘ ఉపాధ్యక్షులు జ్యోతుల కొండల్‌రావు అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. మండల మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు పార్థివ సందర్శించి, పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వికలాంగుల సంఘంలోని సభ్యులు అందరూ కలిసి మృతుని కుటుంబానికి 6000 రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎంపీటీసీ బోడ పూలునాయక్ పార్టీ నాయకులు వల్లపు శ్రీనివాస్, నామాల రవి, మర్రి రామస్వామి, రాజు, సాంబయ్య ఉన్నారు.

విద్యార్థి కుటుంబానికి ఉపాధ్యాయుల సాయం

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న షేక్ షమీం తండ్రి షేక్ అజ్మత్ ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన కలిగిన వరదలలో కొట్టుకుపోయి చనిపోయారు. బాధిత విద్యార్థి కుటుంబాన్ని నెక్కొండ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సందర్శించి బాధిత కుటుంబానికి 50కిలోల బియ్యం, రూ.1250 నగదు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారావు, ఉపాధ్యాయులు కే ఇమ్మానియేల్, రమేష్, రఘురామయ్య, లక్ష్మణ్, వినయ్, నరసయ్య, సుధాకర్, అయ్యుమ్ పాల్గొన్నారు.

షెటర్స్ పలగొట్టిన నిందితుడు అరెస్ట్

నవతెలంగాణ-వరంగల్

రాత్రి సమయంలో ప్రధాన నిందితుడైన బసవరాజ్‌ను బుధవారం అరెస్టు చేసామని మట్టెవాడ పోలీసులు తెలిపారు. మట్టెవాడ సీఐ గోపి తెలిపిన వివరాల ప్రకారం.. బసవరాజు, రాంబాబు, మరొక ఇద్దరు కలిసి ఏడు మోరిల వద్ద గల జగదాంబ ఐరన్‌షాప్, దుర్గా ఐరన్ షాప్, కనకదుర్గ ఐరన్ షాప్‌ల షట్టర్ తాళాలు పగల గొట్టి కౌంటర్లో ఉన్న రూ.35వేలను దొంగిలించినారని తెలిపారు. కనకదుర్గ షాప్ యజమాని అయిన సల్ల శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని గుర్తించి, ప్రధాన నిందితుడైన జువ్వనూరు బసవరాజ్‌ను అరెస్టు చేసి, షట్టర్ తాళాలు పగలగొట్టేందుకు ఉపయోగించిన గడ్డపార, టేబుల్ డ్రా నుండి డబ్బులు తీసుకుటకు ఉపయోగించే స్క్రూ డ్రైవర్‌ను స్వాధీనం చేసుకునిరిమాండ్‌కు తరలిస్తున్నామని తెలిపారు.

ఈ నెల 30న చలో హైదరాబాద్

నవతెలంగాణ-కాశిబుగ్గ

రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ విభాగాలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 30న నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయు రాష్ట్రఅధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అనురాధ, శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం 19వ డివిజన్ కాశీబుగ్గలో జరిగిన ఐఎఫ్టియు సమావేశంలో అనురాధ, శ్రీనివాస్‌లు మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

పరకాల సర్కిల్ సీఐ పి. రంజిత్ రావు



నవతెలంగాణ-శాయంపేట

ప్రమాదాలు జరిగినప్పుడు సీసీ కెమెరాల పుటేజీలతో నేరస్తులను పట్టుకోవడమే కాకుండా, నేరాలను నియంత్రించవచ్చని పరకాల రూరల్ సీఐ పి.రంజిత్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ఆటో డ్రైవర్లకు, వ్యాపారస్తులకు, గ్రామస్తులకు సీసీ కెమెరాలపై అవగాహన సదస్సు ఎస్ఐ ప్రమోద్ కుమార్ అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్యఅతిథిగా సిఐ రంజిత్ రావు పాల్గొని మాట్లాడారు. గతంలో ప్రమాదాలు జరిగినప్పుడు సిసి ఫుటేజ్ ల ద్వారా నేరస్తులను పట్టుకొని కేసులు నమోదు చేసినట్లు గుర్తు చేశారు. వ్యాపారస్తులు కూడా సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. ఆటో డ్రైవర్లు తమ వాహనాలను రోడ్లపై నిలిపివేయవద్దని హెచ్చరికలు జారీ చేశారు. వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్, ఫిట్నెస్, ఇన్సూరెన్స్ పత్రాలను కలిగి ఉండాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడపవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కుమారస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.



అంగడి స్థలం కబ్జాకు మళ్ళీ యత్నం

పట్టించుకోని రెవిన్యూ అధికారులు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎల్లాపూర్ గ్రామ శివారులోని సర్వే నెం.316 లో గల అంగడి స్థలాన్ని కొందరు ప్రైవేట్ వ్యక్తులు కబ్జా చేస్తున్న రెవిన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని ఎల్లాపూర్ ప్రభుత్వ భూముల పరిరక్షణ సమితి అధ్యక్షుడు రేణుకుంట్ల దుర్గాప్రసాద్, తెలంగాణ అంబెద్కర్ యువజన సంఘం సభ్యులు ఆరోపించారు.ఎల్లాపూర్ గ్రామంలో సర్వే నెం. 316లో భూమి 4 ఎకరాల 20 గుంటల భూమి గతంలో అంగడికి కేటాయించారని వారు తెలిపారు.ఈ అంగడి స్థలం ఈ సంవత్సరం జనవరి 9న హైదరాబాద్ లో ప్రజావాణిలో దరఖాస్తు ఇచ్చినా ఇంతవరకు తహసీల్దార్,సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు.చుట్టు ప్రహరీ కనీలు పాతుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారని వారు తెలిపారు.బుధవారం కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు జెసిబి సహాయంతో చెట్లను తొలగిస్తున్నారని వారు తెలిపారు.ప్రశ్నించిన గ్రామస్తులనే కబ్జా దారులు ఎదిరిస్తున్నారని గ్రామస్తులు తెలుపుతున్నారు. ఇది అంగడికి సంబంధించిన భూమి అని గ్రామస్తులు ప్రశ్నించగా మీ దగ్గర ఉన్నటువంటి పేపర్లు తెమ్మని గ్రామస్తులనే ఎదిరిస్తున్నారని దుర్గా ప్రసాద్ తెలిపారు.ప్రభుత్వ భూమిని అధికారులు కాపాడి,ప్రభుత్వం చేపట్టబోయే డబల్ బెడ్ రూమ్ లకు,ప్రభుత్వ సంబంధిత వాటికి ఈ స్థలాన్ని ఉపయోగించాలని ప్రభుత్వ భూముల పరిరక్షణ రక్షణ సమితి, అంబేద్కర్ యువజన సంఘం, గ్రామస్తులు కోరుతున్నారు.



తహసిల్దార్ ను కలిసిన ఎంఎస్ఎఫ్ నాయకులు

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట తహసిల్దారుగా కల్వల సత్యనారాయణ ఇటీవల ఉద్యోగ బాధ్యతలు స్వీకరించగా బుధవారం మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా ఇన్చార్జ్ ముక్కెర ముఖేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు రేణిగుంట్ల నగేష్, ఎమ్మెస్ ఎఫ్ మండల నాయకులు జోసెఫ్, నవీన్, వంశీ, రజినీకాంత్, ఆరుణ్, రాజేష్ పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-దామెర

జాతీయ పోషణ మాసాన్ని పురస్కరించుకొని దామెర సెక్టార్ ఆధ్వర్యంలో పోషణ మాసం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ పరకాల ప్రాజెక్టు సిడిపిఓ స్వాతి హాజరై మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం ఎస్సై కొంక అశోక్ సహకారంతో సంవత్సరంలోపు పిల్లలకి వెల్ బేబీ షో బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ భాగ్యలక్ష్మి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి ,ఎమ్మార్వో జ్యోతి వరలక్ష్మి దేవి ,ఏపీవో శారద, ఐసిడిఎస్ సూపర్వైజర్ జంగం రాణి, ఊరుకొండ సెక్టార్ సూపర్వైజర్స్ ఉమాదేవి, ఆర్ఐ సంపత్, ఏఎన్ఎంలు ,అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు తల్లులు హాజరైనారు.

కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ధర్మసాగర్



మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ధర్మసాగర్ మరియు వెలేరు మండలాలకు చెందిన 72 మంది లబ్ధిదారులకు 72 లక్షల 8 వేల 352 రూపాయల విలువగల కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణి చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు.ముఖ్యంగా వ్యవసాయాన్ని పండుగ చేయ డానికి ప్రభుత్వం కతనిశ్చయంతో ఉందని, అందులో భాగంగా రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, రైతుబీమా, పంటల బీమా పథకాలతో రైతన్నలను ఆదుకుంటుందన్నారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, నాయకులు ఎర్రవెల్లి శరత్, గుర్రపు ప్రసాద్, రాజు యాదవ్, వనమాల, బొడ్డు కుమార్, యాదగిరి, రమేష్, మల్లిక్వా, పాల్గొన్నారు.



కుట్టు శిక్షణతో మహిళలకు స్వయం ఉపాధి

నవతెలంగాణ-శాయంపేట

మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించడానికి కుట్టు శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ప్రాజెక్టు మేనేజర్ ఇన్నారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ప్రాజెక్టు క్షేత్ర సిబ్బంది కుక్కల కల్పన ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటుచేసిన మహిళలకు కుట్టు శిక్షణ శిబిరం ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని కుట్టుశిక్షణను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నవయుగ సొసైటీ అధ్యక్షులు కోసరి గోపాల్, పాలకవర్గ సభ్యురాలు ఎడ్ల రజిత, జాతీయ అకాడమీ కన్స్ట్రక్షన్ కో-ఆర్డినేటర్ ఆడెపు సబిత, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ అక్కల రమేష్, పి యు మేనేజర్ మానస, క్షేత్ర సిబ్బంది కుక్కల కల్పన, రాంబాబు, తిరుపతి, ప్రశాంత్, మహిళలు పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సన్మానం

నవతెలంగాణ-వేలేరు

వేలేరు మండల పిఆర్టియు టిఎస్ అధ్యక్షులు రొడ్ల భానుప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జెడ్పిహెచ్ఎస్ వేలేరు గెజిటెడ్ హెచ్ఎం జి రాజన్నను, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జెడ్పిహెచ్ఎస్ పీచర ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు వేణు గోపాల్ రావు లను ఆ సంఘ సభ్యులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంఎన్ఓ ఎం చంద్రమౌళి, పిఆర్టియు టిఎస్ మండల ప్రధాన కార్యదర్శి పతంగి సమ్మయ్య, పీటర్, ప్రభాకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సుజాత, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఎల్ఎఫ్ఎల్ హెచ్ ఎం లీలాబాయి, ఎంపిపిఎస్ వేలేరు ఉపాద్యాయ బందం, పిఆర్టియు-టిస్ మండల సభ్యులు, ఉపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు.

గౌడ సంఘం 48వ డివిజన్ అధ్యక్షునిగా రఘు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



పల్లె లక్ష్మణ్ గౌడ్ నాయకత్వంలోని తెలంగాణ గౌడ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు శ్రీపతి గోపి గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం రోజున 48వ డివిజన్ దర్గా కాజీపేట కు చెందిన మోడం రఘు గౌడ్ ను 48వ డివిజన్ అధ్యక్షునిగా నూతనంగా నియమించారు ఈ సందర్భంగా మోడం రఘు గౌడ్ మాట్లాడుతూ గౌడ జాతిని ఏకం చేసి గౌడ గీతా కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని వారి కష్టసుఖాలలో పాలుపంచుకుని సంఘాన్ని బలోపేతం చేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల లక్ష్మణ్ గౌడ్, స్టేట్ జాయింట్ సెక్రెటరీ జనగాం వెంకటేశ్వర్లు గౌడ్, చిర్ర వెంకట స్వామి గౌడ్, మోడం యాదగిరి , మోడం దశరథం, మోడమ్ ఆగయ్య, మోడం బాబురావు, మోడం రాజు, మోడం సారంగపని, మోడం సుధాకర్, మోడం రమేష్, చందు పాల్గొన్నారు.

తిరుమలలో అఖండ హరినామ సంకీర్తన

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని సూరంపేట గ్రామంలోని శ్రీ రామదాసు మహిళా భజన మండలి సభ్యులు బుధవారం తిరుమల తిరుపతిలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో అఖండ హరినామ సంకీర్తన చేశారు. మాడవీధులలో భక్తి గీతాలు ఆలపిస్తూ నగర సంకీర్తన చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామదాసు భజన మండలి మండల శాఖ అధ్యక్షులు మన్నెం రామ్ రెడ్డి, భజన మండలి అధ్యక్షురాలు పగడాల మౌనిక, ఉపాధ్యక్షులు బోనాల శ్రీలత, గౌరవ సభ్యులు రాజయ్య, కిష్టయ్య, లక్ష్మీ, విజేత, వజ్రదేవి, వసంత, పుష్పలీల, రేణుక తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణనాథులకు పూజలు

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని అన్ని గ్రామాల్లో భక్తులు నెలకొల్పిన మండపాల్లో భాద్రపద శుద్ధ చవితిని మొదలుకొని ప్రతిరోజు గణనాథులకు భక్తులు ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మండల కేంద్రంలో హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద నెలకొల్పిన గణపతికి భక్తులు భక్తిశ్రద్ధలతో కొబ్బరికాయలు పూలు పండ్లు నైవేద్యాలతో తరలివచ్చి ఐదవ రోజైన బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి రంగు యాదగిరి భక్తుల చేత విఘ్నేశ్వరునికి అర్చనలు ప్రత్యేక పూజలు చేయించారు. వాడ వాడలో గణనాధులు భక్తుల చేత పూజలు అందుకుంటున్నారు. గ్రామ గ్రామాన గణపయ్య పాటలతో భజన లు మహా అన్నదానాలతో సందడి నెలకొంటోంది. కార్యక్రమంలో హిందూ ధర్మ పరిరక్షణ సమితి గణపతి మండప నిర్వాహకులు కొంపెల్లి రవి, వెల్డి కపిల్, వడ్డేపల్లి రాజు, డాక్టర్ జగన్నాథం, కొంపెల్లి కష్ణ, కొంపల్లి మణికుమార్ , వడ్డేపల్లి ప్రసాద్, శశాంక్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

గురువారం సెప్టెంబర్ 12, 2024

ఛలో భూపాలపల్లి జన చైతన్య యాత్ర

తెలంగాణ ఉద్యమకారులు ఫోరమ్

రాష్ట్ర నాయకులు అయ్యూబొద్దీన్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి జిల్లాలో 16 తేదీన జరగబోయే చైతన్య యాత్రను జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారులు ఫోరమ్ రాష్ట్ర నాయకులు అయ్యూబొద్దీన్ కోరారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలో 16 తేదీన జరగబోయే చైతన్య యాత్రకు మండల వాసులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ మలి దశ పోరాటం లో భాగంలో క్రియ శీలకంగా ఉద్యమం చేసిన నాయకులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఎవరైతే మలిదశ ఉద్యమంలో పోరాటం చేసి ఉద్యమాలకు బలైన కేసుల పాలైన నాయకులపై ప్రభుత్వం స్పందించాలన్నారు. సీఎం చెప్పినట్టుగా 250 గజాల భూమి తో ఇల్లు నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేయాలని కోరారు. బస్సుపాసు, రూ.25వేల పింఛన్ ఉద్యమకారుల కుటుంబాలకు హెల్త్ పాలసీ అందించేలా కార్యచరణ రూపొందించాలన్నారు. లేదంటే ఈ పోరాటం మరో తెలంగాన ఉద్యమం అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ ఫోరం మండల అధ్యక్షులు సట్ల సత్యనారాయణ జనరల్ సెక్రెటరీ కలికోట దేవేందర్ నల్ల బుగ ధర్మయ్య ఆన్నారి ప్రభాకర్ అక్రముద్దీన్ జనగాం పోచం తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 13న చలో కడవెండి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్యకు నివాళులర్పించడానికి సెప్టెంబర్ 13న చలో కడివెండికి తరలి రావాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపందా మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. మహబూబాబాద్ లోని మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర వక్రీకరణను నిరసిస్తూ అమరులను త్యాగాలను కీర్తిస్తూ సెప్టెంబర్ 13న జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడివెండి దొడ్డి కొమరయ్య స్తూపం నుండి కామారెడ్డిగూడెం షేక్ బందకి స్థూపం వరకు భారీ ర్యాలీ, సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. అందరు హాజరై జయప్రదం చేయాలని అన్నారు. సెప్టెంబర్ 13 నుంచి 17 వరకు గ్రామ గ్రామాన సభలు సమావేశాలు ర్యాలీలు స్థూపాల వద్ద నివాళులు అర్పించేలి కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, జిల్లా నాయకులు ముంజంపల్లి వీరన్న, బిళ్ళకంటి సూర్యంతోపాటు డివిజన్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, జక్కుల యాకయ్య పాపారావు, యాకయ్య పాల్గొన్నారు.

ఓటు వేయడం ప్రతి పౌరుడి బాధ్యత

మధర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఫౌండర్ విక్రమ్ కుమార్

నవతెలంగాణ-తొర్రూరు

ప్రతు పౌరుడికి ఓటు అనేది హక్కు అని, ఓటు వేయడం బాధ్యత అని మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సిరికొండ విక్రమ్ కుమార్ అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ కూడా రాకముందే ఓటర్లను ప్రలోభ పెట్టి తననే సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని తీర్మానం చేసుకున్నది సోషల్ మీడియాలో వైరల్ అయిన విషయంపై బుధవారం మేయిల్ ద్వారా రాష్ట్ర ఎన్నికల కమిషనర్, కలెక్టర్, పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేశారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం చెరువుకోమ్ము తండా గ్రామంలో గత రెండు రోజుల క్రితం రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా తననే ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని అందుకు గ్రామంలో మూడు గుడులు, ఓటుకో వెయ్యి రూపాయలు ఇస్తానని ఓటర్లను ప్రలోభ పెట్టి తీర్మానం చేసుకున్నట్టు సోషల్ మీడియాలో వైరల్ అయిన విషయాన్ని గుర్తు చేశారు. రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగినప్పుడే అన్ని విధాల అభివృద్ధి జరుగుతుందన్నారు.

ముమ్మరంగా టీటీఎఫ్ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం మండలంలో ముమ్మరంగా సాగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు, జిల్లా బాధ్యులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై భవిష్యత్తులో అనుసరించాల్సిన కార్యక్రమాలపై ఉపాధ్యాయులకు వివరిస్తూ సభ్యత్వ నమోదు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వీరు నాయక్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శివ నాయక్, మహబూబాద్ జిల్లా అధ్యక్షులు భద్రు నాయక్, ప్రధాన కార్యదర్శి భాస్కర్, రవీందర్, భావు సింగ్, బిచ్చు, భాస్కర్, బాలాజీ, మురళి, మోహన్, రాంబాబు, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని రామన్నగూడెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన గంధపాక ఉప్పలయ్య బాధిత కుటుంబానికి 5000 రూపాయలను ఆర్థిక సహాయంగా మాజీ సర్పంచ్ కాసు విజయమ్మ కుమారుడు యువ నాయకుడు రంజిత్ రెడ్డి బుధవారం అందజేశారు. గ్రామపంచాయతీ సిబ్బంది బొల్లం ఎల్లయ్య మృతి చెందగా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు.

కార్యకర్తలను కాపాడుకుంటాం : సురేష్

నవతెలంగాణ-పెద్దవంగర

పార్టీ కార్యకర్తల కుటుంబాలను అన్ని విధాల కాపాడుకుంటామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. ఉప్పెరగూడెం సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీరాం సాంబి తండ్రి వెంకన్న మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల నాయకులు వెంకన్న పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు దుంపల శ్యామ్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ జాను, గ్రామ పార్టీ అధ్యక్షులు దుంపల ఉప్పలయ్య వేముల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయు మండల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-పెద్దవంగర

పీఆర్టీయు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అవుతాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం పీఆర్టీయు సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కమిటీ ఎన్నికకు జిల్లా అధ్యక్షుడు సంకా బద్రీనారాయణ, ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి, గొట్టిముక్కుల శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. మండల నూతన అధ్యక్షుడిగా గంగిశెట్టి రమేష్, ప్రధాన కార్యదర్శిగా వెలిదే సురేష్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులుగా తాళ్ల పెల్లి విద్యాసాగర్, మహిళా ఉపాధ్యక్షులుగా పల్లె రజిత, మహిళా కార్యదర్శిగా మాటేటి ఉమాదేవి, కార్యదర్శిగా కొలిపాక బాలరాజు ఎన్నికైనట్లు తెలిపారు. సీపీఎస్ వెంటనే రద్దు చేసి, పాత పెన్షన్ స్కీమ్ విధానాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కళాధర్, ప్రభాకర్ రెడ్డి, బూసాని సోమయ్య క్షీరసాగర్ రవి కుమార్, యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణేష్ నిమజ్జనం

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలోని ఫోటోగ్రాఫర్ సింగారపు స్వర్ణలత నాగేంద్రప్రసాద్ దంపతుల స్వగహంలో గణపతిని ఐదు రోజులు భక్తిశ్రద్ధలతో గణపతి పూజ నిర్వహించి అనంతరం ఆఖరి వాగులో నిమజ్జనాన్ని చేసే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. పూజల అనంతరం బ్రాహ్మణ కొత్తపల్లి నెల్లికుదురు మధ్యలో ఉన్న ఆఖరి వాగులో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సింగారపు నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరం దీక్షిత్, ఉడుత మహేష్, తోట సునీల్, లాలస తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌సీఓ కార్యాలయం మహబూబాబాద్‌లోనే కొనసాగించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పార్లమెంట్ కేంద్రంలో 3జిల్లాల పరిధి ట్రైబల్ రీజినల్ కోఆర్డినేటర్ కార్యాలయంను మహబూబాబాద్ పార్లమెంట్ కేంద్రంలోనే కొనసాగించాలని ములుగు తరలించాలని ఆలోచన విరమించుకోవాలని టీజీఎస్ జిల్లా కార్యదర్శి భూక్యా హరినాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు బుధవారం ఆర్సిఓ కార్యాలయం ముందు ధర్నా చేసి మాట్లాడారు. మహబూబాబాద్ పార్లమెంట్ కేంద్రంలో ఎప్పటి నుండో కొనసాగుతున్న ఆర్సీఓ కార్యాలయం ములుగు జిల్లాకు తరలించాలని కొంతమంది ప్రభుత్వ మంత్రి అండదండలతో కుట్ర చేస్తున్నారని అన్నారు. తక్షణమే ఆ ఆలోచనను వెనక్కి తీసుకోవాలి అని అన్నారు. ఎక్కువ శాతం మహబూబాబాద్ జిల్లాలోని గురుకులాలు ఉన్న తరలించడం దుర్మార్గమని అన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు కేలోత్ సాయికుమార్ మాట్లాడుతు.. ఇప్పటికే ఐటిడిఏ ఆఫీసు ములుగు పరిధి ఏటూరునాగారంలో ఉందని అన్నారు. మళ్ళీ ఆర్సీఓ కార్యాలయంను ములుగుకు తరలించడం అంటే మహబూబాబాద్ జిల్లా ప్రాంత వాసులకు అన్యాయం చేయడమే అని ధ్వజమెత్తారు. మహబూబాబాద్ పార్లమెంట్ కేంద్రంలోనే ఆర్‌సీఓ కార్యాలయం ఉండాల్సిందేనని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సాయికుమార్ మాట్లాడుతూ... అన్న తమ్ముడు లాగా ఉన్న ఆదివాసి గిరిజనుల మధ్య చిచ్చుపెట్టే ఆలోచన చేస్తే మాత్రం మంత్రి సీతక్కని రాష్ట్రంలో తిరగనివ్వమని అన్నారు. గిరిజన యూనివర్సిటీ ములుగు జిల్లాలో ఉందని, ఐటీడీఏ కూడా ములుగు జిల్లాలో ఉందని, గిరిజన శాఖ సంబంధించిన మూడు జిల్లాల గురుకులాల హెడ్ ఆఫీస్ ఆర్‌సిఓ కార్యాలయం కూడా తరలించడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆనంద్ వెంకన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా కో- కన్వీనర్ సూర్య ప్రకాష్, జ్యోతిబాసు, కమిటీ సభ్యుడు రాజేష్, వీరేందర్, గిరిజన సంఘం నాయకులు కోటియానాయక్, వీరన్ననాయక్, సోమ్లానాయక్ పాల్గొన్నారు.



మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్

నవతెలంగాణ-తొర్రూరు

ఇటీవల భారీగా కురిసిన వర్షాలకు నష్టపోయిన మత్స్యకారుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షులు చిల్లా సహదేవ్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తొర్రూర్ డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అనుమానుల ఝాన్సీ రాజేందర్ రెడ్డి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో కురిసిన భారీ, అతి భారీ వర్షాలతో ముదిరాజ్ మత్స్యకార్మికులు తీవ్రంగా నష్టపోయారని ఆదుకోవాలని కోరారు. జిల్లాలో 196 మత్స్యపారిశ్రామిక సహకార సంఘాలలో 13వేలమంది సభ్యులు కొనసాగుతున్నారని, జిల్లాలోని చెరువులపై ఆధారపడి 1 లక్ష 26 వేల ముదిరాజ్ కుటుంబాలు జీవిస్తున్నారని తెలిపారు. అతి భారీ వర్షాల వలస రూ.36కోట్ల96 లక్షల నష్టం మత్స్యకార్మికులకు జరిగిందని అన్నారు. జిల్లాలోని మత్స్యశాఖ పరిధిలో ఉన్న చెరువులు తెగి ముదిరాజ్ లు భారీగా నష్టపోయారని, వివిధ ప్రాంతం నుండి చేప పిల్లలను కొనుగోలు చేసి చెరువులలో 15కోట్ల69 లక్షల చేప పిల్లలను చెరువుల్లో వదలడం జరిగిందన్నారు. రెండేండ్లుగా చేపలను పట్టనందున జిల్లాలో సుమారు 1375 టన్నుల చేపలు వర్షాలతో కిందికి వెళ్ళటం జరిగిందని అన్నారు. దీంతో రూ.13కోట్ల75లక్షల నష్టం వాటిల్లిందని అన్నారు. రూ.3 కోట్ల 31 లక్షల విలువైన వలలు కొట్టుకుపోయాయని అన్నారు. చెరువులలో చేపలను దొంగల బారి నుండి కాపాడుటకు రాత్రిపూట ఉపయోగించుకొనే బోట్లు 194 వరదలలో కొట్టుకు పోవడం జరిగిందని, వీటి నష్టం రూ.77లక్షల60 వేలు ఉంటుందని అన్నారు. ఇలా అన్ని రకాలుగా మత్స్యకారులు నష్టపోయారని వెంటనే వారిని ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల చీఫ్ ప్రమోటార్ కొత్తూరు రమేష్ ముదిరాజ్, జిల్లా ప్రధానకార్యదర్శి అలువాల సోమయ్య ముదిరాజ్, జిల్లా కార్యదర్శి దుంపల వెంకట్రాములు ముదిరాజ్, నరసింహులపేట, దంతాలపల్లి, తొర్రూరు మండలాల అధ్యక్షులు మంద వెంకన్న ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



అమరవీరుల ఆశయ సాధన కోసం నిరంతరం పోరాడుతాం

సీపీఐ జిల్లా కార్యదర్శి.విజయసారథి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

అమరవీరుల ఆశయ సాధన కోసం నిరంతరం పోరాడుతాం అని సీపీఐ జిల్లా కార్యదర్శి విజయసారథి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా బుధవారం తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామాలోని తమ్మెర వెంకటరామ నరసయ్య స్థూపానికి తెలంగాణ అమరవీరుల స్తూపాలకి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. విజయ సారధి పాల్గొని అమ్మాపురం అంబేద్కర్ సెంటర్ నుండి ఊరేగింపు నిర్వహించారు. విజయ సారధి మాట్లాడుతూ బ్రిటిష్ వలస పాలనకు నైజాం సైన్యానికి వ్యతిరేకంగా పోరాడి, కోట్లాదిమంది ప్రజలలో చైతన్యాన్ని రగిలించిన యోధులే తెలంగాణ సాయుధ పోరాట యోధులు అన్నారు. తెలంగాణ చరిత్రలోనూ, పోరాటం తోను సంబంధంలేని మతోన్మాద శక్తులు నేడు తెలంగాణ చరిత్రకు మతరంగును పులుముతున్నాయన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వాస్తవిక గాధ నేటి యువతరానికి తెలియాల్సి ఉందని అన్నారు. విసునూరు రామచంద్రారెడ్డి , రజాకారుల మూకల దౌర్జన్యానికి స్థానిక గ్రామాల్లోనే వడ్డేపల్లి పుల్లయ్య, కడుదుల గోపయ్య సజీవదహనం అయ్యారని అన్నారు. తెలంగాణ పోరాటాలను వక్రీకరిస్తున్న వ్యక్తులకు, పార్టీలకు, బుద్ధి చెప్పాలన్నారు. సిపిఐ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు మాట్లాడుతూ నాటి పోరాటయోధుల స్ఫూర్తితోనే పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. అనంతరం హరిపిరాల గ్రామంలో వల్లపు కొమరెల్లి స్తూపానికి, వెంకటాపురంలోని మొగుళ్ళ మల్ల య్య స్తూపానికి, తొర్రూర్‌లోని మన్నూరు వెంకటయ్య స్తూపాలకు పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఓమా బిక్షపతి, మండల కార్యదర్శి. బందుమహేందర్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఘనపురం లక్ష్మను, డీహెచ్‌పిఎస్ నాయకులు గూడెల్లి ఎల్లయ్య, గ్రామ కార్యదర్శి బూరుగు యాదగిరి, గ్రామ మాజీ సర్పంచులు గూడెల్లి ఎల్లయ్య, మామిళ్ళపల్లి రమేషు, కోటగిరి ఏకాంతం, జనగం శ్రీనివాస్, పంజాల పాపయ్య పబ్బోజు బ్రహ్మాచారి తదితరుల పాల్గొన్నారు.

ముమ్మరంగా మహా అన్నదానం కార్యక్రమాలు

నవతెలంగాణ-కొత్తగూడ

మండల కేంద్రంలోని వినాయక నవరాత్రుల ఉత్సవం సందర్భంగా మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కొత్తగూడ గ్రామానికి చెందిన కల్లూరి కష్ణ చారి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జవహర్ లాల్ నెహ్రూ యువజన సంఘం అధ్యక్షులు మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్. సభ్యులు యాదగిరి కిరణ్, రాహుల్ సుమన్, తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : కే సముద్రం మండల కేంద్రం లోని పద్మశాలి సంఘ భవనంలో నవరాత్రి ఉత్సవాల్లో మహా అన్నదానం చేశారు. ఈ అన్న ప్రసాద దాత సామల ఉపేందర్ పద్మ దంపతులు, జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్రెడ్డి, తరాల వీరేష్, పద్మశాలి సంఘం అధ్యక్షులు సామల నర్సయ్య కోశాధికారి మామిడాల శ్రీనివాస్ సహాయ కార్యదర్శి అనుమాండ్ల సమ్మయ్య, పట్టణ అధ్యక్షుడు చిట్యాల వీరన్న ,కోశాధికారి మిడతనపల్లి ప్రకాష్ యూత్ అధ్యక్షుడు చెలమల్ల కిరణ్ భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడు సామల రమేష్ గౌరవ అధ్యక్షులు సామల నర్సయ్య కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ : మరిపెడ మున్సిపాలిటీతో పాటు మండలంలోని గ్రామాలల్లో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. మరిపెడలోని కమాన్ బజార్ యూత్ బాయ్స్ ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో అన్నదాన దాత కొమ్మనబోయిన బిక్షం, కొమురమ్మ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కమాన్ బజార్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పోతుల శ్యాం, బయ్య లక్ష్మణ్, వజ్జ దేవేందర్, కొమ్మనబోయిన బిక్షం,కొమురమ్మ,వజ్జ వెంకన్న నీలమ్మ,పోతుల వెంకన్న మంగమ్మ, పోతుల ఉపేందర్ యాకలక్ష్మి,వజ్జ మల్లయ్య శిరీష, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ జీపీ సిబ్బంది వేతనాలు విడుదల చేయాలి

నవతెలంగాణ-కొత్తగూడ

గ్రామపంచాయతీ సిబ్బంది పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ కొత్తగూడ, గంగారం సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి ల్యాదల్ల రాజు కోరారు. స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం లో గ్రామ సిబ్బందికి వేతనాలు అందకనే అనేక రకాలుగా ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు రాష్ట్రంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం వారి బాధలను గుర్తించి వేతనాలు విడుదల చేస్తుందని అనుకుంటే నిరాశే ఎదురైందని అన్నారు. గ్రామాన్ని అతి శుభ్రంగా ఉంచేది గ్రామ సిబ్బందని అలాంటి వారిని ప్రభుత్వం చిన్నచూపు చూడడం సరికాదన్నారు. వేతనాలు అందించడంలో జాప్యం చేయడం వల్లే వారి కుటుంబాలు అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోగాల బారిన పడకుండా ప్రతిరోజు గ్రామ రోడ్లను మురికి కాలువలు, వాడలను శుభ్రపరిచే సిబ్బంది బాధలను అర్థం చేసుకొని పెండింగ్ వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. మాస్టర్ పేమెంట్ సిబ్బందిని వెంటనే ఆన్లైన్ చేయాలని వారు కోరారు లేనియెడల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు చింత యాకయ్య కార్యదర్శి మిడతపల్లి రవి నాయకులు ఐఎఫ్టియు నాయకులు కంగాల పాపన్న, సుమంత్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

దేవాదాయ భూముల ఆక్రమణపై విచారణ జరిపించాలి

సేవాలాల్ సేన మండల ఇన్చార్జి జాటోత్ సురేష్ నాయక్

నవతెలంగాణ-తొర్రూరు

మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అన్నారం రోడ్డు లో ఉన్న దేవాదాయ భూములు ఆక్రమణకు గురయ్యాయని వీటిపై సమగ్ర విచారణ జరిపించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని సేవాలాల్ సేన తొర్రూరు మండల ఇన్చార్జి జాటోతు సురేష్ నాయక్ కోరారు. బుధవారం హైదరాబాదులోని ప్రజావాణిలో ప్రజావాణి వైస్ చైర్మన్ చిన్నారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ తొర్రూరు పట్టణ కేంద్రంలోని అన్నారం రోడ్డులో ఉన్న వేణుగోపాలస్వామి ఆలయ భూములు సర్వేనెంబర్ 130 లో గల 6 ఎకరాలు ఎండోమెంట్ భూములో కొంత ఆక్రమణకు గురైందని అన్నారు. ఆక్రమణదారులకు తొర్రూరు మున్సిపల్ శాఖ పర్మిషన్లు ఇస్తూ ప్రోత్సహించడమేమిటని విమర్శించారు. ప్రస్తుత ఎమ్మెల్యే స్పందించి ఈ విషయంపై తగు విచారణ జరిపించి ఎండోమెంట్ భూములలో చుట్టూ బౌండరీస్ ఏర్పాటు చేస్తే ఆక్రమణకు గురికాకుండా ఉంటుందని అన్నారు. ఆక్రమణదారులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు వృక్షశాస్త్ర అధ్యాపకుడు మర్సకట్ల అనిల్ కుమార్ రూ.7వేల విలువగల స్టడీ మెటీరియల్ ఉచితంగా అందించినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సి పాల్ అరిగకుటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం స్టడీ మెటీరియల్ అందించే కార్యక్రమాన్ని చేపట్టారు. పేద విద్యార్థులను ప్రోత్సహిస్తూ, వారి సర్వతోముఖాభివద్ధికి కృషి చేస్తున్నారని అభినందించారు. అధ్యాపకులు బండి శ్రీనివాస్, బంటు కవిరాజు, ముక్కెర ప్రకాష్ బాబు, ప్రభుత్వ అధ్యపకుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎనమాల సుధాకర్, పెద్దూరి వెంకటేశ్వర్లు, కక్కెర్ల రామ్మూర్తి, కూన సతీష్, లాడే మహేందర్, దేశెట్టి యాకన్న మరియు అధ్యాపకేతర ప్రదీప్, లక్ష్మణ్, గౌరీ శంకర్ పాల్గొన్నారు.

పొదుపును అలవాటు చేసుకోవాలి

ప్రగతి సేవా సమితి మండల కోఆర్డినేటర్ చెడుపాక వెంకన్న

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రతి వ్యక్తి పొదుపు అలవాటు చేసుకోవాలని ప్రగతి సేవా సమతి మం డల కోఆర్డినేటర్ చెడుపాక వెంకన్న అన్నారే. మండల కేంద్రంలోని ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. ఖర్చులు తగ్గించుకొని పొదుపు చేసుకుంటే కు టుంబాలు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తాయన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రగతి కార్యకర్తలు రామావతార పద్మ, ఇందిరా, కవిత, రేణుక, వీరాస్వామి, రమేష్ , ఆశోకు రాధిక, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

టీఎఫ్ఎస్ జిల్లా ఉపాధ్యక్షులుగా సంతోష్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా వోమ సంతోష్ ని నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంజిరాల నాగరాజు, గుడిబోయిన గోపికష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ తన యొక్క నియమకానికి తోడ్పడిన జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు.

ఎస్టీయూ మండల ప్రధాన కార్యదర్శిగా జి శ్రీనివాస్

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

ఎస్టీయూ తొర్రూరు మండల ప్రధాన కార్యదర్శిగా గుంటుక శ్రీనివాస్ ను నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరా చారి తెలిపారు. బుధవారం హరిపిరాల హైస్కూల్లో ఆయన మాట్లాడుతూ ఇటీ వల ఉపాధ్యాయుల బదిలీల్లో భాగంగా ఖాళీ అయిన మండల ప్రధాన కార్య దర్శి పదవి స్థానంలో తొర్రూరు మండలంలోని హరిపిరాల ఎంపీపీఎస్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న గుంటక శ్రీనివాస్‌ను నియమించినట్లు తెలిపారు. ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఎస్టియు అలుపెరుగని పోరాటాలు చేస్తుందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా నూతన మండల ప్రధాన కార్యదర్శి గుంటుక శ్రీనివాస్ మాట్లాడుతూ తన ఎన్నికలకు సహకరించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

తెలంగాణ మలిదశ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని ఉద్యమకారులు విజ్ఞప్తి చేశారు. బుధవారం కేసముద్రం మండల మలిదశ ఉద్యమకారులు చాగంటి కిషన్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మొట్టమొదటి తెలంగాణ మలిదశ ఉద్యమ అమరులు ఈ మధ్యకాలంలో చనిపోయిన జిట్టా బాలకృష్ణారెడ్డి, బొమ్మన బోయిన అనసూర్య, మాందాటి ఏకాంబరంకు నివాళి అర్పించారు. భవిష్యత్తులో కేస ముద్రం మండల కేంద్రంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దస్రు నాయక్, బాలమోహన్, నరసింహారెడ్డి, వెంకటయ్య, యాకయ్య ,శ్రీనివాస్ ,స్టాలిన్ ,కొమురయ్య ,పరమేశ్వర్ వెంకన్న సూర్య తదితరులు పాల్గొన్నారు.

సమ్మయ్య గౌడ్ పరామర్శ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామంలో కెంచ మొగిలి భార్య కేంచ రాజమణి బైక్ పై నుండి జారిపడి ప్రమాదవశాత్తు మృతి చెందారు. వారి కుమారులు రాధాకృష్ణ, సూర్యకుమార్‌లను సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్యగౌడ్ పరామర్శించారు. ఫౌండేషన్ సభ్యులు ఎర్రం శెట్టి అశోక్, చిలువేరు సాయి గౌడ్, శాగంటి రాము, పబ్బతి ప్రశాంత్ గౌడ్,, గంధసిరి సోమన్న, మోడం రాజు,షేక్ జానీ, మహమ్మద్ సైదులు, చిట్టె కుమార్,కందల శ్రీకాంత్,రఫీ,సింగని వేణు తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ సభకు తరలిరావాలి

నవతెలంగాణ-తొర్రూరు

భారతదేశ చరిత్రలో విప్లవ విద్యార్థి సంఘంగా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం తన 50వ ఆవిర్భావ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తుందని ఆ సంఘం తొర్రూరు డివిజన్ అధ్యక్షుడు భూక్య నందీశ్వర్ అన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో 50 వసంతాల లోగోను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నూతన జాతీయ విద్యా విధానంను ఉపసంహరించుకునే వరకు పోరాడుతామని అన్నారు. సెప్టెంబర్ 30న హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో జరుగు సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి రామ్ చరణ్, ఉపాధ్యక్షులు వెంకన్న, సహాయ కార్యదర్శి సంతోష్, కోశాధికారి వీరు, దేవేందర్, భాష, ప్రశాంత్, బాలు, మహేందర్, వెంకన్న, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

పృథ్వి యూత్ ఆర్థికసాయం

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నిరుపేద ఏర్పుగొండ అజయ్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న పృథ్వి యూత్ బాధిత కుటుంబానికి బుధవారం రూ.25 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన వీరస్వామి(దాసు) మృతి చెందగా బాధిత కుటుంబానికి రూ.3000, పూనం లచ్చమ్మ కుటుంబానికి రూ.2000 సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ నిర్వాహకులు దోస పాటి శ్రీనివాస్, ముత్యం శ్రీనివాస్, పుల్లూరు రాజు, రమేష్ పాల్గొన్నారు.

తులసిరాంకు మాజీ జెడ్పీటీసీ పరామర్శ

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, బెడ బుడిగ జంగం మండల సీనియర్ నాయకుడు కిన్నెర తులసిరాం (90) రోడ్డు ప్రమాదంలో గాయపడి హాస్పిటల్లో ట్రీట్ మెంట్ తీసుకొని ఇంటికి చేరుకున్నారు. ఆయయను మాజీ జెడ్పీటీసీ ఎం శ్రీనివాస్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కడెం యాకయ్య, మాజీ ఎంపీటీసీ డొనక ఉప్పలయ్య, మండల మాజీ కో ఆప్షన్ అంకూస్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-గార్ల

గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలకు బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, నేషనల్ మెడికల్ షాపు యజమాని బానోత్ హతిరాం ఆర్థికసాయం అంద జేశారు. పట్టణంలోని ప్రతి మండపానికి రూ.3 వేలు, 25 కేజీల బియ్యం చొప్పున మొత్తం రూ.84 వేలు, ఏడు క్వింటాళ్ల బియ్యాన్ని కాంగ్రెస్ నాయ కులతో కలిసి బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జాటోత్ ఝాన్సీలక్ష్మీ, మాజీ ఎంపిపి మాళోత్ వెంకట్ లాల్, కాంగ్రెస్ నాయకులు రావూరి వెంకట్రామయ్య, ఎస్ వెంకట్ రెడ్డి, ఆళ్ల సాంబశివరావు, రావూరి మోహన్ రావు, దుర్గాప్రసాద్, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, ఆయా గణేష్ మండపాల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.